# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 24, డిసెంబర్ 2024 16 పేజీలు


## బయ్యారంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



2లో...

బయ్యారం, డిసెంబర్23, ప్రభాతవార్త: బయ్యారం మండలకేంద్రంలో ఉన్న కేజీబివి, ఎస్సి బాలుర హాస్టల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నామలపాడులోని ఈఎంఆర్ఎస్‌లను సోమవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

## ఘనంగా సింగరేణి ఆవిర్భావ వేడుకలు

ప్రమాదరహిత సింగరేణి కోసం పని చేయాలి

వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



2 లో..

భూపాలపల్లి, డిసెంబర్23, ప్రభాతవార్త: ప్రమాదరహిత సింగరేణిగా సింగరేణి కోసం ప్రతి ఒక్కరు కృషి చేసి, సంస్థ మనుగడకు సహకరించాలని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. భూపాలపల్లి ఏరియాలో 136వ సింగరేణి ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో సోమవారం సాయంత్రం అత్యంత కన్నుల పండువగా జరిగిన కార్యక్రమంలో కార్మికులను ఉద్దేశించి జీఎం ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడారు. సింగరేణి ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని సింగరేణి కార్మిక కుటుంబాలకు, సింగరేణి ఉద్యోగులకు, యూనియన్ ప్రతినిధులు, ప్రాంత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

## సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌లో పురోగతి లేదు



2లో..

మీడియా సమావేశంలో మాజీ మంత్రి హరీశ్‌రావు

హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త, డిసెంబరు 23 : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 24 అంతస్థుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఇప్పటి వరకు ఏ పురోగతి లేదని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేసిఆర్ తలపెట్టిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుంది అన్నారు. అన్నీ డిపార్ట్మెంట్లో పేదలకు అందుబాటులో ఉండాలని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం చేపట్టారు.

## అడవి ఆముదం కాయలు తిని విద్యార్థులకు అస్వస్థత

అస్వస్థకు గురైన 8మంది విద్యార్థులు

పోలంపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘటన

మహాముత్తారం, డిసెంబర్ 23, ప్రభాతవార్త: అడవి ఆముదం కాయులు తిని విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం పోలంపల్లి ప్రాథమిక పాఠశాలలో సోమవారం చోటుచేసుకుంది.



2 లో..

## డిడి పోచం పై భగ్గుమన్న ఆదివాసీ సంఘాలు

ఏజెన్సీ విద్యను భ్రష్టు పట్టిస్తున్నాడని ఆవేదన

ప్రధాన రహదారి పైన బైఠాయించిన ఆదివాసీ సంఘాలు

ఐటిడిఎ భవనం పైకి వెళ్లి నిరసన తెలిపిన నిరసనకారులు

డిడి నిర్లక్ష్యంతో మూతపడుతున్న జిపిఎస్ పాఠశాలలపై ఐటిడిఎ అధికార యంత్రాంగానికి శ్రద్ధ లేదా అని ప్రశ్న...?

ఏజెన్సీ డిఎస్సీ నిర్వహించాలని డిమాండ్

డిడి తప్పులు చేసినా ప్రాజెక్ట్ అధికారి మౌనం వహిస్తున్నారని.. ఆగ్రహం

చెరువు శికాన్ని కబ్జా చేస్తే కనిపించడం లేదా అంటూ మండిపాటు

ములుగు జిల్లా క్రైమ్ ప్రభాతవార్త: రోజురోజుకి ఏజెన్సీలో కుంటుపడుతున్న విద్యావ్యవస్థ పై ఆదివాసి సంఘాలు ఐక్యంగా గళమెత్తాయి. తమకు అందాల్సిన ప్రతిఫలాలు దొడ్డి దారిన అక్రమార్కులకు కట్టబెడుతున్నాడని డిడి పోచం పై ధ్వజమెత్తారు. ఈ క్రమంలో ఐటిడిఎ ద్వార ఆదివాసీలకు చెందాల్సిన అభివృద్ధి ఫలాలు, ఉద్యోగాల విషయంలో అవకతవకలకు పాల్పడుతున్న డిడి పోచంను వెంటనే సస్పెండ్ చేసి విచారణ జరపాలని ఏటూరునాగారం ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టిన ఆదివాసీ సంఘాల నాయకులు కొమరం భీమ్ విగ్రహానికి పూల దండలు వేసి ర్యాలీగా బయలుదేరినారు.





2 లో..

# సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌లో పురోగతి లేదు

మొదటి పేజి తురువాయి..

సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేసిఆర్ తలపెట్టిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుంది అన్నారు. అన్నీ డిపార్ట్మెంట్లో పేదలకు అందుబాటులో ఉండాలని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం చేపట్టారు. గతం లో నిను వచ్చినప్పుడు ఎలా ఉందో.. ఇప్పుడూ అలానే ఉంది, అని పురోగతి లేదు అని అన్నారు. ఒక కార్పొరేట్ ఆసుపత్రి వైద్యం పేదలకు అందాలనే ఉద్దేశంతో ఈ ఆస్పత్రి నిర్మాణం చేపట్టారు కేసీఆర్. ఉత్తర తెలంగాణ పేద ప్రజలకు అందుబాటులో ఉండేలా 2000 పడకల ఆస్పత్రి కి శ్రీకారం చుట్టారు. 1600 ఎస్ఎప్టి నుండీ 2000 ఎస్ఎప్టి పెంచారు. 2024 జూన్ వరకు రెడీ కావాలని ప్రతిపాదనలు చేశాం అని అన్నారు. ఇప్పుడూ ఎలా ఉందో చూస్తున్నాం. పేదలకు సరైన వైద్యం అందడం లేదు. వరంగల్ జిల్లా లో హై టెక్ టవర్ లో వైద్య సేవలకు ఆస్పత్రి నిర్మాణం చేపట్టినట్టు. 14 ఫ్లోర్ లో హాస్పిటల్, మరో 10 ఫ్లోర్ లో అడ్మినిస్ట్రేషన్ ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మన ఆసుపత్రి ఎత్తు 91 మీటర్లు.. ఏం ప్రాబ్లం లేదు గుండె, కిడ్నీ, లివర్ క్యాన్సర్ అత్యాధునిక టెక్నాలజీ తో వైద్యం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏడాది ఓపిక పట్టినం.. డెవలప్ మెంట్ లేదు



అన్నారు. వెంటనే యుద్ధప్రాడిదికనా ఆస్పత్రి నిర్మాణం పూర్తి చేయాలి అన్నారు. కోడి గుడ్డు మీద ఇకలు పికినట్టు ఉంది.. ఇక్కడా ప్రభుత్వం పని.. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నాయకులను తొక్కుకుంటూ సిఎం అయ్యారు.. పేదల పథకాలను బంద్ చేశారు అని కాంగ్రెస్ ప్రభుత్వం లో క్రైమ్ రేట్ పెరిగింది అన్నారు. ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడమే కాంగ్రెస్ ప్రభుత్వం పని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# అడవి ఆముదం కాయలు తిని విద్యార్థులకు అస్వస్థత







మొదటి పేజి తురువాయి..

పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న మంది విద్యార్థులు పిట్టల వర్షణ్, రాంనేని హర్ష, చంద్రగిరి రుత్విక్, బాసుల వర్షిణి, రాంనేని అనుర్ విన్యశ్రీ, రాంనేని హర్షిత, మల్లికార్జున్, పాడి వైష్ణవిలు అడవి ఆముదం కాయలు తిని అస్వస్థకు గురైనట్లు తెలిపారు. పాఠశాల ప్రారంభం కాకముందే విద్యార్థులు ఉదయం సుమారు 9గంటల ప్రాంతంలో సమీపంలో ఉన్న అడవి ఆముదం కాయలు తిని వాంతులు, విరేచనాలు చేసుకోవడంతో గమనించిన ఉపాధ్యాయురాలు విద్యార్థుల నుండి విషయం తెలుసుకొని వెనువెంటనే విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం అందించినట్లు తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో చికిత్స అందించగా పిట్ల వర్షణ్, రాంనేని హర్ష అనే విద్యార్థులు పరిస్థితి బాగాలేకపోవడంతో 8మంది విద్యార్థులను 108సహాయంతో భూపాలపల్లి వంద పడకల ఆసుపత్రికి మెరుగైన చికిత్స నిమిత్తం తరలించినట్లు తెలిపారు.

# ఘనంగా సింగరేణి ఆవిర్భావ వేడుకలు



మొదటి పేజి తురువాయి..

సింగరేణిలో అంకితభావంతో పనిచేస్తూ, రక్షణతో పనిచేస్తూ ప్రమాద రహిత సింగరేణిగా మార్చుటకు కృషి చేయాలన్నారు. నిర్ధేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని సూచించారు. సింగరేణిలో సంఘటితంగా పనిచేయటం వలన సంస్థ అభివృద్ధి దిశగా పయనిస్తుందని, ప్రతి ఏటా మాదిరిగా ఉద్యోగులకు లాభాల వాటాను గత ఏడాది 32 శాతం చెల్లించటం జరిగిందని వెల్లడించారు. 136 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ ప్రస్తుతం 22 అండర్‌గ్రౌండ్, 17 ఓపెన్‌కాస్టు గనులతో సుమారు 41 వేల మంది ఉద్యోగులతో దక్షిణాది రాష్ట్రాల్లో ముందంజలో ఉందన్నారు. గత ఏడాది రికార్డులను తిరగరాస్తూ ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తూ డిమాండ్‌కు తగ్గ బొగ్గును అందించుటకు, సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు సాగుతున్నామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 52 మిలియన్ టన్నులు ఉత్పత్తి లక్ష్యం కాగా 48.03 మిలియన్ టన్నులను సాధించి 92 శాతం సాధించామని, భూపాలపల్లి ఏరియాలో 35 సంవత్సరాల నుండి బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను నిరాటంకగా చేపడుతున్నామని, రానున్న రోజులలో మరిన్ని గనులను చేపట్టడం ద్వారా నిక్షిప్తమైన బొగ్గును వెలికితీయటం జరుగుతుందని వెల్లడించారు. సాయంత్రం పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ అధికారులను సన్మానం చేశారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు హాజరైన వారిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు ఎస్ కవీంద్ర, జోతి, టి వెంకట్రామిరెడ్డి, డాక్టర్ పద్మజ, సాగర్, కావూరి మారుతి, రామక్రిష్ణారెడ్డి, సీజే సురేఖ, గుండు రాజు, శ్రావన్‌కుమార్, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు శ్రీనివాస్, బేతెల్లి మధుకర్‌రెడ్డి, సేవా కార్యదర్శి లక్ష్మి, సేవా సభ్యులు హాజరయ్యారు.

**ఘనంగా స్టాల్స్‌ప్రారంభం...** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి సంస్థ సోమవారం సింగరేణి డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సింగరేణి డే ఉత్సవాల్లో భాగంగా జీఎం కార్యాలయం ఆవరణలో జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి సింగరేణి పతాకంను ఆవిష్కరించారు. అనంతరం జీఎం కార్యాలయంలో ఉత్తమ సేవలను అందించిన ఉద్యోగులకు రివార్డులను అందజేశారు. పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో సింగరేణి తదితర విభాగాలు తయారు చేసిన స్టాల్స్‌ను భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావుతో కలసి జీఎం ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ సింగరేణి సంస్థ మనుగడ కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పలు సంస్కరణలు చేపట్టడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే లాభాల వాటా పెంపుతో పాటు సింగరేణి కార్మికులకు గృహ వసతి, ఇతర సదూపాయాలను కల్పించటం జరిగిందని వెల్లడించారు. సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిన్లు పేర్కొన్నారు. పలు రకాల స్టాల్స్‌ను సేవా అద్యక్షురాలు, ఇతర అధికారులు ప్రారంభించగా సింగరేణి కార్మిక కుటుంబాలు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అప్పం కిషన్, బుర్ర కోంరయ్య, ముంజాల రవీందర్, దాట్ల శ్రీనివాస్, పిప్పాల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

**విజేతలకు బహుమతుల ప్రధానం...** సింగరేణి డే సందర్భంగా నిర్వహించిన రంగవల్లి, దీపాలంకరణ పోటీలలో విజేతలుగా నిలిచిన కే రేణుక, ఎన్ తిరుమలరాజ్, డి స్వాతి, ఉత్తమ గృహాలంకరణ విజేతలు కేటికే 1 ఇంక్లయిన్‌కు చెందిన బి శ్రీనివాస్, కేటికే 5వ గనికి చెందిన దార మల్లేష్, ఉత్తమ ఉద్యోగులు చిదురాల అనిల్‌కుమార్, పిస్క శ్రీకాంత్, ఉత్తమ అధికారులుగా వేమూరి కృష్ణకాంత్, పెద్దపాటి అభిషేక్, వెల్‌బేబి షో విభాగంలో విజేతలుగా నిలిచిన పి యక్షిత్ విఘ్నేశ్వరన్, కే జాహ్నవి, కే రుద్ర, పి అదిత్‌శ్రీహాన్, జే మహిమా, జి నయానికలకు బహుమతులను అందజేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి.

# బయ్యారంలో కలెక్టర్ అకస్మిక తనిఖీ

మొదటి పేజి తురువాయి..

ఈ సందర్భంగా వసతి గృహాల్లోని డైనింగ్ హాల్, కిచెన్‌షెడ్, తరగతి గదులు, స్టడీ రూమ్స్, స్టోర్ రూమ్స్ పరిసరాలను పరిశీలించారు. డైట్ మెనూ ప్రకారం అందించాలని, పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య, వైద్యం అందించాలని సూచించారు. రాత్రి సమయంలో విద్యుత్ సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. భోజనం సిద్ధం చేసే సిబ్బంది పరిశుభ్రత పాటించాలన్నారు. అన్ని వసతిగృహాల్లో విద్యార్థిని విద్యార్థులకు భోజనం, వైద్యసౌకర్యంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అన్ని సబ్సిడిల ద్వారా క్షేత్రస్థాయిలో వైద్య శిభిరాలు నిర్వహించాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, సిజనల్ వ్యాదులు రాకుండా చర్యలు తీసుకోవాలని, ఆరోగ్య కార్యకర్తల చేత షెడ్యుల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కలెక్టర్ వెంట తహశీల్దారు విజయ, ఎంపిడివో విజయలక్ష్మి, సంబందిత అధికారులు ఉన్నారు.

# డిడి పోచం పై భగ్గుమన్న ఆదివాసీ సంఘాలు

మొదటి పేజి తురువాయి..



ఏటూరునాగారం ఐటిడిఎ ఎదుట సోమవారం ఆదివాసీ సంఘాలు 163వ ప్రధాన రహదారి పై బైటాయించి డిడి పోచం ని సస్పెండ్ చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. స్థానిక పోలీసులు వచ్చి నిరసన కారులను రహదారి పై నుండి ఖాళీ చేపించారు. అనంతరం ఐటిడిఎ భవనం పైకి ఎక్కి నిరసన కారులు నిరసన తెలిపినారు. ఆదివాసీల అభివృద్ధి కోసం ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులు ఆదివాసీలకు చెందకుండా పక్క దోవ పడుతున్నాయని ఆదివాసీ సంఘాల నాయకులు ఆరోపించారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల ఏజెన్సీలో సీఆర్టీల నియమాకాల పై విడుదల చేసిన నోటిఫికేషన్ లోపభూయిష్టంగా ఉందని విమర్శించారు. గిరిజనులకు అన్యాయం చేసేదిగా ఉన్న ఈ నోటిఫికేషన్ వ్యతిరేకిస్తూ ఆందోళన చేపట్టినారు. దీనికి కారణం అయిన ఐటిడిఎ లో డీడీగా పని చేస్తున్న పోచంను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఏటూరునాగారం మండలంలోని శంకరాజుపల్లి, వీరాపూర్ జిపిఎస్ పాఠశాలలు, కన్నాయిగూడెం మండలంలో రెండు, మహబూబాబాద్ జిల్లాలో 17, వెంకటాపురం మండలంలో రెండు పాఠశాలలు ఉపాధ్యాయులు లేక మూత పడ్డాయి అని ఆదివాసీ సంఘాల నాయకులు అయిన కొప్పుల రవి, కొర్స నర్సింహా మూర్తి, కోర్నబెల్లి గణేష్, పులిశా బాలు పేర్కొన్నారు. డిడి పోచం వ్యవహారం శైలి కారణంగా ఏజెన్సీ విద్య మిద్యగానే మిగులుతోందని మండిపడ్డారు. ఏజెన్సీ డిఎస్సి నిర్వహించి ఆదివాసీ నిరుద్యోగులను ఆదుకోవాలి...సిఆర్టి లను, కంటింజెంట్ వర్కర్లను, ఏఎన్ ఏమ్స్ లను క్రమబద్ధికరించాలన్నారు. ఏజెన్సీ డిఎస్సి నిర్వహించి ఆదివాసీ నిరుద్యోగులను ఆదుకోవాలన్నారు. ఐటిడిఎ లో ఎటువంటి ప్రభుత్వ ఉత్తర్వులు లేకుండా గిరిజనేతరులు ఉద్యోగాలు చేస్తున్నట్లు తెలిపారు. వారిని తొలిగించి ఆదివాసీలకు అవకాశం కల్పించాలని వినతిపత్రాల్లో పేర్కొన్నారు. 57 జిఓ ద్వారా ప్రాజెక్ట్ అధికారికి సంక్రమించిన సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ కొనసాగించాలన్నారు. సివిల్ వివాదాల్లో పోలీసుల ప్రమేయం తగ్గించాలని పరిపాలన అధికారి రాజ్ కుమార్ కి తెలిపారు. ఆదివాసీలకు వ్యతిరేఖంగా విడుదల చేసిన సిఆర్టి నోటిఫికేషన్ రద్దు చేసి కొత్త నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. చెరువు శిఖాన్ని కబ్జా చేస్తే కనిపించడం లేదా...ఐటిడిఎ ఎదుట ఉన్న ప్రభుత్వ చెరువు శిఖాన్ని కబ్జా చేసి నిర్మాణాలు చేస్తూ ఉంటే అధికారులు నిద్ర పోతున్నారా అని ఐటిడిఎ పరిపాలన అధికారి రాజకుమార్ ని నిలదీశారు. బినామీల పేరుతో కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కబ్జా చేస్తూ ఆదివాసీ మహిళల పైన దాడులు చేపిస్తున్నా పట్టించుకోవడం లేదని పరిపాలన అధికారి పైన విరుచుకుపడ్డారు. ఐటిడిఎ సాక్షిగా ఆదివాసీల పైన జరుగుతున్న దాడులను ఆదివాసీ సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ భూములను కబ్జా చేసిన గిరిజనేతరుల పైన క్రిమినల్ కేసులు పెట్టాలని ఐటిడిఎ పరిపాలన అధికారి అయిన రాజ్ కుమార్ ని కోరినారు. ఐటిడిఎలో గిరిజనేతరుల హవా కొనసాగుతోందని అన్నారు. ఐటిడిఎలో గిరిజనేతరుల అక్రమ చొరబాటును అరికట్టాలని ఆదివాసీ సంఘాల నాయకులు పట్టుబట్టినారు. ఈ సమావేశంలో ఏఎస్యూ రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి, ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స. నర్సింహా మూర్తి, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు పులిశ బాలు, స్టేట్ జనరల్ సెక్రటరీ కోర్నెబెల్లి గణేష్, మహిళా నాయకురాలు పాయం అనిత, గిరిజన అభ్యుదయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముద్దబోయిన రవి, రాష్ట్ర కో కన్వినర్ పోడెం బాబు, కుంజ మహేష్, దేవుడమ్మ తదితరులు ధర్నాలో పాల్గొన్నారు.

# భూపాలపల్లిలో 160 కేజీల గంజాయి పట్టివేత

**అక్రమ రవాణా చేస్తున్న నలుగురు అంతర్ రాష్ట్ర సభ్యుల ముఠా అరెస్ట్**

**స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ.40 లక్షలు**

**గంజాయి తరలిస్తున్న షిఫ్ట్ కార్ సీజ్ చేసిన పోలీసులు**

**పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ**

**జిల్లా కార్యాలయంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె**



*భూపాలపల్లి క్రైమ్/గణపురం డిసెంబర్ 23 ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గణపురం మండలంలో పోలీసులు భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా రవాణా చేస్తున్న నలుగురు అంతర్ రాష్ట్ర సభ్యుల ముఠా అరెస్ట్ చేసి రూ.40 లక్షల విలువచేసే 160 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. గంజాయి తరలిస్తున్న షిఫ్ట్ కార్ సీజ్ చేసినట్లు జిల్లా కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరె వివరాలు వెల్లడించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ వివరాలు తెలుపుతూ.. గంజాయి రవాణా చేస్తున్న వారిలో మొదటి నిందితుడిగా ఈస్ట్ గోదావరి జిల్లా మండపేట మండలం ద్వారపూడి గ్రామానికి చెందిన తోట మాధవరావు, రెండవ నిందితునిగా ఒరిస్సా చిత్రకొండ గ్రామానికి చెందిన భీమ్ ప్రసాద్ ,మూడవ నిందితునిగా ఒరిస్సా చిత్రకొండకు చెందిన సోమరు టాక్రి , విశాఖపట్నం ద్వారకా నగర్ గ్రామానికి చెందిన మక్కువ మోసిస్ గంజాయి అక్రమ రవాణా చేస్తున్నట్లు పక్కా సమాచారంతో గణపురం ఎస్సై అశోక్ తన సిబ్బందితో కలిసి గణపురం మండలం రవి నగర్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా ములుగు వైపు నుంచి భూపాలపల్లి వైపు వెళ్తున్న స్విఫ్ట్ కారు నెంబరు ఏపీ 29 ఎసి 6115 నుఆపి వాహనాన్ని తనిఖీ చేయగా 75 ప్యాకెట్లలో సుమారు 160 కిలోల గంజాయి కనిపించగా, వెంటనే వారిని అదుపులోకి తీసుకొని విచారించారని ఎస్పీ తెలిపారు. నలుగురు కలిసి ఒక ముఠాగా ఏర్పడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం మండలం దారకొండ గ్రామానికి చెందిన బాబురావు వద్ద 160 కిలోల గంజాయి తక్కువ ధరకు కొనుగోలు చేసి భూపాలపల్లి పరిసర ప్రాంతాల్లో విక్రయించేందుకు కారులో తరలిస్తుండగా వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి నిందితులని కోర్టులో హాజరు హాజరు పరిచినట్లు ఎస్పీ వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా గంజాయి అక్రమ రవాణా, తోపాటు సేవిస్తున్న వారి పై పోలీసులు, పటిష్ట నిఘా పెట్టి పూర్తిస్థాయిలో గంజాయిని నియంత్రించేందుకు, జిల్లా ను గంజాయి రహిత జిల్లాగా మార్చే లక్ష్యంగా జిల్లా పోలీసు యంత్రాంగం పనిచేస్తుందని, గంజాయి నియంత్రణలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గంజాయి మత్తు పదార్థాలకు సంబంధించిన ఏ సమాచారమయినా, జిల్లా యాంటీ నార్కోటిక్ టీం ఫోన్ నెంబర్ 8712658111, డయల్ 100 కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ పేర్కొన్నారు. పోలీసులను అభినందించిన ఎస్పీగంజాయి అక్రమ రవాణా నిందితులను పట్టుకోవడంలో సమర్థవంతంగా విధులు నిర్వహించిన భూపాలపల్లి డి.ఎస్.పి ఎ. సంపత్ రావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, చిట్యాల సీఐ మల్లేష్, సీసీస్ ఎస్ఐలు మచ్చ సాంబమూర్తి, జె. రమేష్, గణపురం ఎస్ఐ రేఖ అశోక్ సిసిఎస్ సిబ్బంది, గణపురం పోలీస్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె ప్రత్యేకంగా అభినందించారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను త్వరగా పూర్తి చేయాలి

*దుగ్గొండి, డిసెంబర్ 23, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను త్వరగా పూర్తి చేయాలని ఎంపిడివో డా.లెక్కల అరుంధతి అన్నారు. మండలంలోని మైసంపల్లి మండల కేంద్రం ముద్దునూరు, గుడ్డెల్గులపల్లి, మల్లంపల్లి, గోపాలపురం, మహ్మదాపురం, తిమ్మంపేట గ్రామాల్లో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గృహాల కోసం దరఖాస్తున్న చేసుకున్న ప్రతి లబ్ధిదారుల ఇంటికి వెళ్లి సమాచారం కంప్యూటర్‌లో నమోదు చేయాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి పూర్తి స్థాయిలో తప్పులు లేకుండా సమాచారం సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రాజేంద్రప్రసాద్, రఘుపతి, ప్రదీప్, అనిల్‌కుమార్, దేవేందర్, నరేష్, సతీష్‌కుమార్, జంపాల మధు, అంగన్వాడీ టీచర్ శ్రీదేవి, కారోబార్ అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

*చెన్నారావుపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త*

రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయుడి కుటుంబానికి పూర్వ విద్యార్థులు అండగా నిలిచారు. చెన్నారావుపేటలోని సిద్దార్థ గురుకుల పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుడు జగదీశ్వర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలిసిందే. ఈ మేరకు నాడు విద్య బుద్దులు నేర్పిన గురువు కుటుంబానికి సిద్దార్థ 2007 బ్యాక్‌కు చెందిన విద్యార్థులు ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కందిక ప్రవీణ్‌కుమార్, ముకుంద్, కార్తిక్, వంశీ, మొగిళి, అన్వేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలతో శారీరక దారుడ్యం పెంపొందుతుంది

*దుగ్గొండి, డిసెంబర్ 23, ప్రభాతవార్త*



క్రీడలతో శారీరక దారుడ్యం పెంపొందు తుందని పాఠశాల చైర్మన్ నగబోయిన రవి అన్నారు. మండల కేంద్రం ఆదర్శవాణి పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలకు ఆదర్శ వాణి విద్యార్థులు ఎంపికైన సందర్భంగా విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలతో స్నేహ భావం పెరుగుతుందన్నారు. క్రీడలు భవిష్యత్‌లో మంచి మార్గాలను చూపిస్తాయన్నారు. ఈ నెల 16వ తేది నుండి 22 వరకు జిల్లా స్థాయి పలు క్రీడల్లో పాల్గొని రాష్ట్ర స్థాయి పోటీలకు 12మంది విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. రెజ్లింగ్ క్రీడల్లో గండకోటి వరుణ్, జూడో క్రీడల్లో ఎస్.కమల్, ఎస్.రాహుల్, ఎస్.రిషికేష్, కార్తిక్, సిద్దు, కృతిక, నక్షత్ర, సైక్లింగ్ క్రీడల్లో ఆడపాక కౌషిక్, ఆట్యాపాత్య క్రీడల్లో ఏ.సాయికుమార్, బీ.సాయికుమార్, అక్షయ్‌లు గెలుపొందారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బిక్షపతి, ఎక్జిక్యూటీవ్ ప్రిన్సిపాల్ మణికంఠ, ప్రిన్సిపాల్ స్రవంతి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అభాగ్యునికి అండగా సిఎస్ఐ ఫాస్టర్

*నల్లబెల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని రైతువేదిక సమీపంలో ఉన్న చెట్టు క్రింద గత కొన్ని సంవత్సరాలుగా ఓ అభాగ్యుడు అంగవైకల్యంతో దుర్భర జీవితాన్ని కొనసాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో సోమవారం స్థానిక సిఎస్ఐ చర్చి ఫాస్టర్ ఈ.పి.ప్రసాద్, చర్చి సెక్రటరి నాగెల్లి ప్రకాష్‌లు గమనించి ఆ అభాగ్యుని వద్దకు వెళ్లి తాను నివసిస్తున్న గుడారాన్ని శుభ్రం చేయడంతో పాటు పైకప్పును సరిచేసి ఆ వికలాంగున్ని స్నానం చేయించి శుభ్రం చేయడంతో పాటు కొత్త బట్టలను అందించి భోజన ఏర్పాట్లు చేయడంతో స్థానికులు, మండల ప్రజలు వారిని అభినందించారు. అనంతరం బట్టలతో పాటు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వీరి వెంట కే.నవీన్, జే.రాజు, మాజీ ఎంపిటిసి జన్ను జయరావు, సుదర్శన్, నవీన్, సమ్మయ్య తదితరులు ఉన్నారు.

## ఉరివేసుకొని ఒకరి ఆత్మహత్య

*చెన్నారావుపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త*



ఉరివేసుకొని ఒకరు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని ముద్దుపురం గ్రామంలో నెలకొంది, స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఎగ్గడి రాజ్‌కుమార్ అనే వ్యక్తి స్థానికంగా కూలి ఇతర పనులు చేసేవాడు. ఈ క్రమంలో ఆర్థిక ఇబ్బందులు అలాగే మధ్యానికి అలవాటు పడ్డాడన్నారు. దీంతో జీవితంపై విరక్తి చెంది ఉరివేసుకొని ఆతన్మత్యకు పాల్పడ్డారన్నారు. మృతుడి భార్య మౌనిక ఇద్దరు కుమారులు ఉన్నారన్నారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్‌రెడ్డి తెలిపారు.

## నర్సింగ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు వసతి కల్పించాలి

*నర్సంపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త*

నర్సంపేట మెడికల్ కళాశాలలో చదువుతున్న నర్సింగ్ కళాశాల విద్యార్థినిలకు నర్సంపేటలో వసతి కల్పించాలని గ్రీవెన్స్ సెల్‌లో ఏబీఎస్ఎఫ్ స్వేరోస్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బొట్ల నరేష్, స్వేరోజ్ జిల్లా అధ్యక్షుడు శనిగరం రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలలో నర్సింగ్ చేస్తున్న విద్యార్థులకు లోకల్‌లో వసతి లేకపోవడం వలనల నర్సింగ్ చదువుతున్న విద్యార్థులు గంగదేవిపల్లి నుండి నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలకు ప్రతి రోజు అప్‌అండ్ డౌన్ చేయవలసిన పరిస్థితి నెలకొందని కావున జిల్లా కలెక్టర్ స్పందించి నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదువుతున్న నర్సింగ్ కళాశాల విద్యార్థులకు నర్సంపేట ప్రాంతంలో వసతి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దు, వినయ్, శ్రీకాంత్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## బీఎంఎస్ సర్కిల్(రాష్ట్ర) ఆర్గనైజింగ్ సెక్రటరీగా వడ్లకొండ రాజ్‌కుమార్

*నర్సంపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త*



బీఎంఎస్ భారతీయ మజ్దూర్‌సంఘ్ తెలంగాణ సర్కిల్(రాష్ట్ర) ఆర్గనైజింగ్ సెక్రటరీగా వడ్లకొండ రాజ్‌కుమార్ ఎన్నికయ్యారు. ఈ రోజు నాడు జాయింట్ సర్కిల్ 4వ కాన్ఫరెన్స్ తెలంగాణ సర్కిల్ సర్దార్ పటేల్ ఆడిటోరియం క్రీమ్‌టూ నారాయణగూడ హైదరాబాద్‌లో జరిగిన మహాసభలో అనంత కార్‌పాల్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. నా నియమాకానికి సహకరించిన జాతీయ రాష్ట్ర నాయకులకు వడ్లకొండ రాజ్‌కుమార్ కృతజ్ఞతలుతెలిపారు. నా నియమకం నా సంఘం పట్లమరింత బాధ్యత పెంచిందన్నారు.

## గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారంతో ఆరోగ్యవంతం

*దుగ్గొండి, డిసెంబర్ 23, ప్రభాతవార్త*



గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యవంతంగా ఉంటారని స్టేట్ టీమ్ మెంబర్ డా.సౌజన్య అన్నారు. మండలంలోని కేశవపురం ప్రాథమిక ఆర్యోకేంద్రాన్ని మాత శిశు సంరక్షణ స్టేట్ బృందం గురువారం ఆకస్మికగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీల నమోదు, చిన్నపిల్లల టికాల రికార్డులను తనిఖీ చేశారు. మాత, శిశు పిల్లల తల్లుల ఇంటికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గర్భిణీ స్త్రీలను చూస్తున్నారా, చిన్నపిల్లలకు టీకాలు వేయిస్తున్నారా, రక్తహీనతతో ఉన్న గర్భిణీ స్త్రీలకు ఐరన్ మాత్రలను ఇస్తున్నారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో డా.ప్రకాష్, డా.విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సెంట్ థెరిస్సాన్ స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు

*చెన్నారావుపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త*

మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామంలో గల సెయింట్ థెరిస్సా పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. చిన్నారులు వివిధ వేషదారణలతో ఆకట్టుకున్నారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ యాగారెడ్డి, పాఠశాల హెచ్ఎం సీ, ఆరోగ్య, శౌరీలు, కరస్పాండెంట్ సి.అన్నమేరి, సి.సుజాత తదితరులు పాల్గొన్నారు.




# ఆదర్శలో అలరించిన జాతీయ రైతు దినోత్సవ వేడుకలు

**-ఆకట్టుకున్న ఆదర్శ అగ్రి ఎక్స్‌పో**

**-గ్రామ రైతులకు ఘన సన్మానం**

*కాటారం, డిసెంబర్ 23, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్‌లో సోమవారం జాతీయ రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాల్లోని రైతులను సాధరంగా స్వాగతించి అన్నదాతల ఔన్నత్యాన్ని చాటి చెపుతూ రైతుల పట్ల సమాజంలో గౌరవం నింపేలా వారిని ఘనంగా శాలువాలతో సన్మానించారు. రైతులతో విద్యార్థులకు వ్యవసాయం పట్ల అవగాహన కల్పించారు. ఈసందర్భంగా రైతులు పంట సాగు చేసే విధానం, ఎదుర్కొనే సమస్యలు, రైతులకు సమాజంలో ఇవ్వాల్సిన గౌరవం, గుర్తింపు పట్ల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక




ప్రదర్శనలు అందరిని ఆలోచింపజేశాయి. విద్యార్థులే రైతులుగా మారి పంట సాగు మొదలు నుంచి మార్కెట్‌కు పంటను తీసుకెళ్లే వరకు అన్నదాతలు పడే కష్టాన్ని కన్నులకు కట్టినట్లు చూపిస్తూ పంట ఉత్పత్తులు, కూరగాయలు, మార్కెట్లో విక్రయించే పద్ధతులపై విద్యార్థులు ప్రత్యేక వ్యవసాయ ప్రదర్శన చేపట్టారు. అనంతరం ఆదర్శ అగ్రి ఎక్స్‌పో పేరిట రైతులకు అవసరమయ్యే ఆధునిక పనిముట్లు, వినూత్న పంటల సాగు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, వ్యవసాయంలో ఏ1 ఇంటిగ్రేషన్‌ను వివరిస్తూ ప్రదర్శించారు. రైతుల జీవితాన్ని, పండించిన పంటల మహత్యాన్ని వివరిస్తూ విద్యార్థులు రూపొందించిన కళా ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈసందర్భంగా పాఠశాల ఛైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ కార్తీక్ రావులు మాట్లాడుతూ..రైతులు దేశానికి వెన్నెముకని, అన్నం పెట్టే రైతన్నలను గౌరవించి ప్రోత్సహించేందుకే రైతులను సన్మానించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కృషిత, రైతులు కొట్టె శ్రీహరి, శేఖర్, జనార్ధన్, చీమల మల్లయ్య, వెంకట్రాజం, తోట బాపు, డొంగిరి రాజయ్య, మాచర్ల రాజయ్య, జక్కు వెంకటస్వామి, రమాదేవి, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అస్వస్థకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి

**-శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు**

**-విద్యార్థులను పరామర్శించిన శ్రీనుబాబు**

*మహాముత్తారం, డిసెంబర్ 23, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం పోలంపల్లి ప్రాథమిక పాఠశాలకు చెందిన 8మంది విద్యార్థులు అడవి ఆముదం కాయలు తిని అస్వస్థకు గురయ్యారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని 100పడకల ఆసుపత్రికి చేరుకొని అస్వస్థకు గురైన విద్యార్థులను పరామర్శించారు. ఆసుపత్రి సిబ్బందిని విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన ఆరోగ్య చికిత్స అందించి త్వరగా కోలుకునేలా చర్యలు చేపట్టాలని శ్రీనుబాబు ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. వారివెంట కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రాంనేని వెంకట్రాజం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## నేడు మంత్రి శ్రీధర్‌బాబు పర్యటన

*కాటారం, డిసెంబర్ 23, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్‌లోని అయ్యప్ప దేవాలయంలో నేడు ఉదయం 10గంటలకు మహాపడిపూజ కార్య క్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పాల్గొననున్నట్లు కాంగ్రెస్ శ్రేణులు సోమవారం ప్రకటనలో తెలిపారు. అనంతరం కాటారం మండలకేంద్రంలోని బిఎల్ఎం గార్డెన్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడుకల కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు.

## మృతుని కుటుంబానికి శ్రీనుబాబు పరామర్శ

*కాటారం, డిసెంబర్ 23, ప్రభాతవార్త*



కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన చీకట్ల రామయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా మంత్రి శ్రీధర్‌బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు సోమవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా మృతుని ఆత్మశాంతి చేకూరాలని చిత్రపటానికి పూలమాలవేసి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పరామర్శలో వారివెంట మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేష్ గౌడ్, కుంభం రమేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## నేడు పుట్ట మల్లన్న ఆలయ నూతన కమిటీ ఎన్నిక

*కాటారం, డిసెంబర్ 23, ప్రభాతవార్త*

కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని సబ్‌స్టేషన్ పల్లె శ్రీ పుట్ట మల్లన్న ఆలయ నూతన కమిటీని నేడు ఎన్నుకోవడం జరుగుతుందని సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. నేడు ఉదయం 9గంటలకు జరిగే ఆలయ కమిటీ ఎన్నికకు ప్రజలందరూ హాజరై పాల్గొనాలని తెలిపారు.

## పెరిగిన స్వామి వారి హుండీ ఆదాయం

*కాళేశ్వరం డిసెంబర్ 23 ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయాల హుండీలను సోమవారం లెక్కించగా 56 రోజులకు గాను 29,26,496 రూపాయల ఆదాయం వచ్చినట్టు ఈవో ఎ, మారుతి తెలిపారు గతం కంటే ఆదాయం పెరిగినట్టు ఆయన అన్నారు హుండీల పర్యవేక్షణాదికరిగా నందనం కవిత, సూపరింటెడెంట్ బుర్రి శ్రీనివాస్, కాళేశ్వరం ఎస్సై చక్రపాణి, అన్నమయ్య సేవ ట్రస్ట్ కరీంనగర్, శ్రీ రాజరాజేశ్వర, కామరెడ్డి శ్రీ లలిత సేవ ట్రస్ట్ సభ్యులు, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్లపల్లి మోడల్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తు

*మల్హర్ రావు, డిసెంబర్ 23, ప్రభాతవార్త*

మండలంలోని ఎడ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల మోడల్ స్కూల్లో జనవరి 6 నుంచి ఆన్‌లైన్ దరఖా స్తులు స్వీకరించనున్నట్లు ఎడ్లపల్లి మోడల్ కళాశాల ప్రిన్సిపల్ పూర్ణచందర్ తెలిపారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 13న ప్రవేశ పరీక్ష ఉంటుందని మండలంలోని అర్హత గల విద్యార్థులు అప్లైచేసువాలని విజ్ఞప్తి చేశారు. 6వ తరగతిలో అన్నీ సీట్లకు ప్రవేశాలు ఉంటాయని, ఏడు నుంచి పదో తరగతి వరకు మాత్రం ఆయా స్కూళ్లలోని ఖాళీల ఆధారంగా భర్తీ చేస్తామని పేర్కొంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు, ఈడబ్ల్యూ ఎస్ కేటగిరీ విద్యార్థులు రూ.125, ఓసీలు రూ.200 చొప్పున దరఖాస్తు ఫీజు చెల్లించి, అప్లై చేసుకోవ చ్చని వివరించారు. ఆసక్తి కలిగిన వారు అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని ప్రిన్సిపల్ పూర్ణ చందర్ తెలిపారు.

## ప్రజావాణీ ఫిర్యాదులను పరిష్కరించాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

ప్రజావాణీలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి జిల్లా అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలు అందజేసిన దరఖాస్తులు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజావాణీలో సమస్య పరిష్కారానికి ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించడంపై దృష్టి సారించాలని సూచించారు. ప్రజల నుండి వచ్చిన 32దరఖాస్తుల పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్‌మెంట్ చేసినట్లు తెలిపారు. ప్రజావాణీలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం చాలా ముఖ్యమైనవని, ప్రతి శాఖలో ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కార స్వభావంపై దరఖాస్తుదారునికి సమాచారం అందించాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందని పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న ప్రజావాణీ కార్యక్రమానికి సంబంధించిన దరఖాస్తులు పరిష్కరించాలని, అట్టి సమాచారం ప్రజావాణి వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ మంగిలాల్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ, ఎస్టీల భూములతో దందా చేయడం సరికాదు

**-దళిత, గిరిజనుల భూములను తిరిగి అప్పగించాలి**

**-బిఆర్ఎస్ నియోజకవర్గ మహిళా ఇంచార్జ్ కేదారి గీత**

*మహదేవపూర్, డిసెంబర్ 23, ప్రభాతవార్త*

ఎస్సీ, ఎస్టీల భూములతో దందా చేయడం సరికాదని, దళిత, గిరిజనుల భూములను తిరిగి అప్పగించాలని బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ మహిళా ఇంచార్జ్ కేదారి గీత అన్నారు. సోమవారం మహదేవపూర్ మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో



మాట్లాడారు. మంత్రి శ్రీధర్‌బాబు సోదరుడు శ్రీనుబాబుకు దక్కన్ సిమెంట్ కంపెనీలో వాటాల కోసం దళిత, గిరిజన భూములను లాక్కోవడం ఎంతవరకు సమంజసమని అన్నారు. గిరిజనుల పట్ల వారికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే దక్కన్ సిమెంట్ కంపనీ పేరుమీ చేయించిన అక్రమ పట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తరతరాలుగా సాగు చేసుకుంటున్న అర్హులైన దళిత, గిరిజన రైతుల పేరిట పట్టాలు చేయాలన్నారు. మహదేవపూర్‌లో అగ్రనాయకునిగా చలామణి అవుతున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబుకు అసైన్డ్ భూమి ఏవిధంగా వచ్చిందో ప్రజలకు వివరించాలన్నారు. అసైన్డ్ భూమి అమ్మడం నేరమని తెలిసి సర్వే నంబర్ 600లో మూడు గుంటల భూమిని ఏవిధంగా విక్రయించాడని అన్నారు. పేదలకు చెందాల్సిన అసైన్డ్ భూమిని అక్రమంగా పొందిన కోట రాజబాబు తిరిగి పేదలకు అప్పగించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వారితో పాటు మహదేవపూర్ మహిళా అధ్యక్షురాలు చిలుక సునీత, ఎలికేశ్వరం బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు అనంత లక్ష్మీ పాల్గొన్నారు.

## బహుముఖ ప్రజ్ఞాశాలి బహుబాషా కోవిదుడు పివి. నరసింహా రావు

*డిసెంబర్ 23 ప్రభాతవార్త బాలసముద్రం*

:హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేడు భారత మాజీ ప్రధాని బహుముఖ ప్రజ్ఞాశాలి బహు భాష కోవిదుడు పి.వి. నరసింహా రావు వర్ధంతి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ ఆడఃఆఃఊఖూఈ శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ, వరంగల్ ఏం.పి. కడియం కావ్య మరియు వర్ధన్నపేట శాసన సభ్యులు కే.ఆర్ నాగరాజులు పి.వి. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం హన్మకొండ బస్టాండ్ వద్ద ఉన్న పి.వి. కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ శాసన సబ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అనర్గళంగా 17 భాషలు మాట్లాడగలిగిన బహుముఖ ప్రజ్ఞాశాలి బహుబాషా కోవిదుడు, ఆర్ధశాస్త్రం, చరిత్ర, చట్టం, రాజకీయాలు, కళలు లాంటి రంగాలలో పట్టున్న వ్యక్తి అని ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడే 1972 లో భూసంస్కరణలు చేపట్టి భూస్వామ్య వ్యవస్తను రూపుమాపి దున్నేవాడికే భూమి అని పిలుపునిచారు.. ఏం.పి. కడియం కావ్య మాట్లాడుతూ ఆయన హయాం లోనే దేశంలోనే మొదటిసారి పేద విద్యార్ధులకి రెసిడేన్సీయల్ విద్య ను ప్రారంబించారు. దేశం కష్టాల్లో ఉన్నప్పుడు ప్రధాని పగ్గాలు చేపట్టిన దేశ ఆర్ధిక వ్యవస్థను సంస్కరణలతో గాడిన పెట్టిన మాహా మేధావి అని అన్నారు. వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ పార్టికి కష్ట కాలంలో



అండగా, అది . ష్టానానికి విధేయుడిగా ఉంటూ, ఆర్ధిక మాంద్యం లాంటి సంఘ టనలు ఎదుర్కొన్న సమర్ధ తవ్పైన నాయకుడు పి.వి. నర సింహ రావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట శాసన సభ్యులు కే.ఆర్. నాగరాజు, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టిపిసిసి కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా మహిళా కాంగ్రెస్ చైర్మన్ బంక సరళ, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ బంక సంపత్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు బొమ్మతి విక్రం, విజయ్ కుమార్, బిళ్ళ రమణా రెడ్డి, మొహమ్మద్ అంకుష్, డాక్టర్ పులి అనిల్ కుమార్, గుంటి కుమార్, గుంటి స్వప్న, టి. మేరీ, లహరి, మొహమ్మద్ జాఫర్, బి. కుమార్ యాదవ్, అన్నేశ్వరపు సురేందర్, టి. మనోహర్, వల్లపు రమేష్, షేక్ అజ్గర్, బి శ్రీధర్ యాదవ్, నాగ సోమేశ్వర్, వీసం సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మొహమ్మద్ ఖుర్షీద్, మాడిశెట్టి సతీష్ , హరి సింగ్, వినయ్, మొహమ్మద్ గౌస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావువర్ధంతి వేడుకలు

*రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 23*

గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి యశస్వనీ ఝాన్సీ రేడ్డి గారి ఆదేశాల మేరకు దేశం గర్వించదగ్గ నాయకుడు పీవీ నరసింహారావు



గారు మహనీయుడి ఆశయ సాధన దిశగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది మాజీ ప్రధాని వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన మండల పార్టీ అధ్యక్షుడు "ఈదులకంటి రవీందర్ రెడ్డి ఈ రోజు రాయపర్తి మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో,స రళీకృత రాజకీయ విధానాలతో ఆర్ధిక విధానాలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపించినా,బహుభాష కోవిందుడు,పరిపాలన దక్షుడు,మాజీ భారతదేశ ప్రధాని భారతరత్న, స్వర్గీయ శ్రీ పివి నరసింహారావు గారి వర్ధంతి సందర్భంగా.ఆ మహనీయుని చిత్రపటానికి,పూలమాలలు వేసి ఘన అంజలి ఘటించిన,కార్యక్రమం రాయపర్తి మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, ఆధ్వర్యంలో జరిగింది. .ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్ మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి పాలకుర్తి సోమనాథ అలయ చైర్మన్ కృష్ణమాచార్యులు రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్ పట్టణ యూత్ అధ్యక్షులు పీరాని ప్రవీణ్సోషల్ మీడియా కాంగ్రెస్ ఆర్డినేటర్ ఉబ్బని నవీన్ మండల నాయకులు: ఓరుగంటి వెంకన్న,ప్రవీందర్ రావు,దేదావత్ రామ నాయక్,మల్యాల నరాస్నిహ మూర్తిచ్బ రఫి,గజ్జి సారాగం, కృష్ణామూర్తి,చెగ్నోడా ప్రశాంత్,దేవ్నేదర్తదితరులు పాల్గొన్నారు.

## నూతన జాతీయ విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలి

*డిసెంబర్ 23, ప్రభాత వార్త సుబేదారి*

:శాస్త్రీయ విద్య సమ సమాజ స్థాపనకై, ఆధిపత్య, అనువాద మరియు విద్యా కాషాయకరణను వ్యతిరేఖంగా పోరాడాలని ఏ ఐ ఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు.2312 2024 రోజున అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు హనుమకొండ జిల్లా కలెక్టర్ గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమఖ్య(ఏ ఐ ఫ్ డి ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం వలన పేద బడుగు బలహీన వర్గాలు చదువుకు దూరమయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి ఈ జాతీయ నూతన విద్యా విధానాల పేరు తో విద్యా కార్పొరేటికరణ కషాయికరణ చేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ముందు అడుగులు వేస్తుంది కాబట్టి ఈ నూతన జాతీయ విద్యా విధానం వల్ల చాలా నష్టాలు ఏర్పడతాయి ఈ పేరుతోనే ఎస్ఎస్సి బోర్డు ఎత్తివేయడం జరుగుతుంది 5 + 3 + 3+ 4 అనే విధానం తీసుకొచ్చి విద్యను కషాయికరణ చేసే విధంగా ఈ కేంద్ర ప్రభుత్వం చూస్తుంది కావున ఈ నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకించాల్సిన అవసరం ఈ విద్యార్థుల్లోకానికి ఎంతైనా ఉంది పేద



విద్యార్థులకు విద్యను దూరం చేయడమే ధ్యేయంగా పన్నాగం పడుతుంది ఈ కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం ముసుగులో పాఠ్య పుస్తకాలలో మత బోధలు చేర్చి మనువాదాన్ని బోధిస్తున్నారు. స్కాలర్ షిప్స్ ఫీజు రియంబర్స్ మెంట్, ఫెలోషిప్స్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలంటే విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేయాలని వారు అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ హాస్టల్స్ కి సొంత భవనాలు నిర్మించి, పెంచిన కాస్మోటిక్ మెస్ చార్జీలను తక్షణమే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విద్యా వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున ఆందోళనకర ఉద్యమాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాలకి హెచ్చరికలు జారీ చేశారుఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, గుగులోత్ వినోద్, గట్టు సాయి బి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## హరీష్ రావును కలిసిన పాపిశెట్టి శ్రీధర్

*హసన్ పర్తి, డిసెంబర్ 23, ప్రభాతవార్త.*

మాజీ ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు సోమవారం హను మకొండ లో ఒక శుభకార్యం కీ విచ్చే యుచున్న సందర్భంగా హస న్పర్తి లో మర్యాదపూర్వకంగా కలిసిన 66వ డివిజన్ తీళిళీ పార్టీ అధ్యక్షుడు పాపిశెట్టి శ్రీధర్. ఈ సందర్భంగా



మాజి మంత్రి హరీష్ రావు శ్రీధర్ నీ శాలువా తో సత్కరించారు. అదే విధంగా రానున్న రోజుల్లో టిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసి, కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించాడు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను, ఉండగడుతూ ప్రజల పక్షాన పోరాడాలని శ్రీధర్ కు ఉపదేశించాడు. హరీష్ రావును కలిసిన వారిలో హసన్పర్తి మండల తీళిళీ పార్టీ అధ్యక్షులు బండి రజినీ కుమార్, శితిదిళీ ఉపాధ్యక్షులు పాడ్డి మల్లారెడ్డి, 66వ డివిజన్ తీళిళీ పార్టీ ఉపాధ్యక్షుడు ఇమ్మడి రాజేందర్, తీళిళీ పార్టీ సీనియర్ నాయకుడు బోడ యుగేందర్, యూత్ అధ్యక్షుడు వేల్పుల సాయి కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ పీవీ నరసింహారావువర్ధంతి వేడుకలు

*డిసెంబర్ 23, ప్రభాతవార్త బాలసముద్రం*

: బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో భారతరత్న, మాజీ భారత ప్రధాని పీవీ నర్సింహా రావు గారి 20వ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా వీపీ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం మాజీ చీఫ్ విప్ మాట్లాడుతూ...భారతదేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసి, ఆర్థిక సంస్కరణలకు ఆధ్యుడు పీవీ గారని కొనియాడారు. దేశంలోని 14 ప్రధాన భాషలు మాట్లడగలిగే బహుభాషా కోవిదుడు పీవీ ని కీర్తించారు. తెలంగాణ వాడు భారత ప్రధానిగా సేవలందించిన పీవీ తెలంగాణకు, దేశానికి ఎంతో గర్వకారణమని తెలిపారు. రాజకీయ సంక్షోభ సమయంలోనూ సమర్ధవంత పాలన అందించిన పరిపాలన దక్షుడు పీవీ అని కొనియాడారు. పీవీ నర్సింహారావు గారికి బీఆర్ఎస్ పార్టీ సముచిత గౌరవం అందించిందని అన్నారు. పీవీ గారి శత జయంతి, జయంతి, వర్ధంతి



కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, మాజీ కార్పొరేటర్ మేకల బాబు రావు, నాయకులు నయీముద్దీన్, సుంచు కృష్ణ, డివిజన్ అధ్యక్షులు సదాంత్, సుహాస్, ఖలీల్, హరినాథ్, నాయకులు రవీందర్ రావు, పరుశురాములు, రవీందర్, జానకీరాములు, మన్సూర్, గౌస్ ఖాన్, ప్రదీప్, దశరథ్, రాజు, విజయ్, శ్రీధర్ రావు, రమేష్, రామకోటి యాకుబ్, వీరస్వామి, రాకేష్ యాదవ్, శ్రీధర్, మహమూద్, సుబ్బు, సర్దార్, దేవమ్మ, విజయ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నూతన వ్యవసాయ మార్కెట్ విధానాలను వ ఉపసరించుకోవాలి

**ఏఐకెఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి**

*డిసెంబర్ 23, ప్రభాతవార్త సుబేదారి*

:23122024 రోజున సంయుక్త కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో సుబేదారి అమరవీరుల స్థూపం ముందు వ్యవసాయ మార్కెటింగ్ పై కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన పాలసీ పత్రాలను అఖిలపక్షం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎన్ రెడ్డి హంస రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మూడవసారి గద్దెనెక్కిన తర్వాత రైతు నల్ల చట్టాలను తుంగలో తొక్కి కార్పోరేట్ వ్యవస్థ కు కొమ్ము కాస్తున్నారు. నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని తీసుకువచ్చి పేద మధ్యతరగతి రైతులకు తీవ్ర నష్టం కలిగించే పాలసీలు తీసుకువచ్చి పెట్టుబడిదారీ వ్యవస్థకు అనుకూలంగా ఉండే పాలసీలు తీసుకువచ్చి రైతులకు నష్టం చేసే విధంగా చట్టాలు చేస్తుంది ఈ కేంద్ర ప్రభుత్వం తక్షణమే నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని ఉపసరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అదేవిధంగా తక్షణమే రైతు సంఘాలతో చర్చలు జరపాలని,పంజాబ్ సరిహద్దుల్లో రైతుల పోరాటం పై అనుచివేతను ఆపాలని గ్రేటర్ నోయిడాలో జైల్లో ఉన్న రైతు నాయకులను విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ఏ ఐ కే స్ జిల్లా బాధ్యులు ఏం. చుక్కయ్య, పైడి సంఘం జిల్లా బాధ్యులు ఉత్కూరి రాములు, కౌడగాని శివాజీ, రాష్ట్ర కమిటీ సభ్యులు వక్కల కిషన్, నీల రవీందర్, మొగిలి శ్రీనివాస్ రావు, ఇందు, జ్యోతి, అనిల్, సందీప్, పరమయ్య, రాజు, అనూష తదితరులు పాల్గొన్నారు.



## పీవీకి ఘన నివాళులర్పించిన హసన్ పర్తి కాంగ్రెస్ నాయకులు.

*హసన్ పర్తి, డిసెంబర్ 23, ప్రభాతవార్త.*

ఆర్థిక సంస్కరణల పితామ హుడు , అపర చాణక్యుడు, బహుభాషా వేత్త పీవీ నరసింహా రావు 20వ వర్ధంతి వేడుకలను హసన్ పర్తి కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించి, ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. . పీవీ గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. ఆయన నిత్య విద్యార్థిగా ఉంటూ ఎదిగిన నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దేవస్థానమాజీ చైర్మన్లు జన్ను రవీందర్. బస్కూరి శ్రీనివాస్. మాజీ జెడ్పిటిసి వింజమూరి వెంకటేశ్వర్లు.పుల్ల రవీందర్. దేవస్థానం డైరెక్టర్ ఆ రెల్లి వెంకటస్వామి.కోడెల మురళి. మేకల ఆనంద్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గొర్రె కిరణ్. కుమార్. సాయిని రామరాజు. మండల్ సోషల్ మీడియా ఇంచార్జ్ బిగుళ్ల సురేష్. ఎన్ టి ఆర్ మొగిలి. శీలం రమేష్. పివి గారి బందులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వైద్యం,విద్య పై ప్రత్యేక చొరవ చూపాలి

**విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవున్న మంత్రి సీతక్క**
**ప్లాస్టిక్ వాడకం పై ప్రజలలో అవగాహన కల్పించాలని ఆదేశాలు**
**అన్ని శాఖల అధికారులు అంకితభావంతో పనిచేయాలి...**
**కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ పథకాలు సకాలంలో లబ్ధిదారులకు అందాలి**
**దిశా సమావేశానికి హాజరైన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్.**
**భద్రాచలం నియోజక వర్గం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు.**



**ములుగు జిల్లా ప్రభాత వార్త,** కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ఎంపీ బలరాం నాయక్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం జరిగింది. రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, భద్రాచలం నియోజక వర్గం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఐటిడిఏ పిఓ చిత్రా మిశ్రా, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, జిల్లా అదనపు కలెక్టర్లు మహేందర్ జీ (రెవెన్యూ), సంపత్ రావు (స్థానిక సంస్థలు), గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ పాల్గొన్నారు.జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలయ్యే ప్రతి పథకం సకాలంలో లబ్ధిదారులకు అందేలా అధికారులు చూడాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి సీత క్కఎంపీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయల వ్యయంతో చేపట్టిన ప్రగతి పనుల లక్ష్యాలను సంబంధించి పంచాయతీరాజ్, జాతీయ రహదారుల విభాగం, గ్రామీణ అభివృద్ధి, రోడ్ల భవనాలు, జిల్లా పరిషత్ , గ్రామీణ తాగునీటి సరఫరా, విద్యుత్, వ్యవసాయ, విద్య, వైద్యం, ఆరోగ్యం, మహిళా శిశు సంక్షేమం నీటిపారుదల తదితర శాఖల ద్వారా జిల్లాలో అమలు చేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం (ఎంజిఎన్ఆర్జిఎస్), నేషనల్ ఫుడ్ సేఫ్టీ (ఎన్ ఎఫ్ ఎస్), నేషన్ సోషల్ అసిస్టెంట్ ప్రోగ్రాం (ఎన్ఎస్ఏపి), దీన్ దయాల్ ఉపాధ్యాయ అంత్యోదయ యోజన (డిడిఏవై), దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన ( డి డి యు జి కే వై), స్వచ్ఛ భారత్ మిషన్, గ్రామీణ్ (ఎస్ బి ఎం జీ), ప్రధానమంత్రి క్రిషి సించాయి యోజన, తదితర పథకాల పురోగతి పై కూలంకషంగా సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లాలోని అన్ని శాఖలకు చెందిన అధికారులు సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహిస్తూ ప్రజలకు విశ్వాసం కల్పించే విధంగా వివరించాలని అన్నారు. వైద్య శాఖలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది రోగులకు విశ్వాసం కల్పించే విధంగా వైద్య చికిత్సలు చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరి ప్రాణం ముఖ్యమని వ్యాధుల కారణంగా ఏ ఒక్కరి ప్రాణం పోవద్దని అన్నారు. జిల్లాలో విద్యను బలోపేతం చేయడానికి పలు సంస్థల సహకారం తీసు కోవడంతో పాటు సియస్ఆర్ నిధులను వినియోగిస్తు న్నామని, రానున్న విద్యా సంవత్సరం లో ఉత్తీర్ణత శాతం పెంచి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలని తెలిపారు. విద్యార్థులకు విద్యతోపాటు విజ్ఞానం పై అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టడం జరిగిందని,ఇటీవల లక్నవరంలో మూడవ దీవిని ప్రారంభించామని వివరించారు. పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడంతో పాటు అడవులను రక్షించు కోవడమే ధ్యేయంగా ఆయా శాఖ అధికారులు చూసుకోవాలని ఆదేశించారు. ప్లాస్టిక్ వాడకం చేయడం వల్ల ప్రాణాలు పోతాయని, చెట్లను నాటడం వలన ప్రాణాలు నిలుస్తాయని ప్రతి ఒక్కరు చెట్లను కాపాడి పర్యావరణాన్ని రక్షించుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ జిల్లాలో పనిచేస్తున్న అన్ని శాఖల అధికారులు అంకిత భావంతో పనిచేస్తూ జిల్లా అభివృద్ధికి సహ కరించాలని అన్నారు. జిల్లాలో చేపట్టే అభివృద్ధి పనులపై ఆయా శాఖల అధికారులు అంచనాలు తయారు చేసి సమర్పించిన పక్షంలో కేంద్రం నుండి నిధులు తేవడానికి సహకరిస్తానని, అధికారులు ఏజెన్సీ ప్రాంతంలో పనిచేయడం అదృష్టంగా భావించా లని అన్నారు. జిల్లాలో ఎమ్మారై పరీక్ష కేంద్రం ఉన్నప్పటికీ ఏజెన్సీ మండలాలైన వాజేడు, వెంకటాపురం మండలాల్లో మరో ఎమ్మారై పరీక్షా కేంద్రాన్ని నెలకొల్పడానికి కలెక్టర్ చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 90 శాతం మంది పేదలు ఉన్నారని ఎమ్మారై పరీక్ష చేసు కోవాలంటే ఆర్థికంగా ఇబ్బందులకు గురవు తున్నారని, క్యాన్సర్ వ్యాధిపై ప్రజలలో అవగాహన కల్పించాలని అన్నారు. క్యాన్సరు వ్యాధి నిర్ధారణ చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రతి నెల 5 లక్షల రూపాయలు ఏజెన్సీ ప్రాంతాలకు అందిస్తున్నదని, అదే తరహాలో మన జిల్లాకు నిధులు తెప్పించడానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా రావాల్సిన అధికారులను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాబట్టుకొని ప్రజా ప్రతినిధులు అధికారుల సహకారంతో జిల్లాను ప్రగతి పథంలో తీసుకెళ్తామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళిక ప్రకారం ప్రజల ప్రయోజనార్ధం అమలు చేసే ప్రతి పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు అవి అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ క్రింద వంద పనిదినాలు పూర్తి చేసిన వారికి ఉన్నతి క్రింద శిక్షణ ఇచ్చి ఉద్యోగం కల్పించి జిల్లా లక్ష్యాన్ని సాధించడం పై అధికారులను అభి నందించారు. భద్రాచలం ఎమ్మెల్యే నియోజక వర్గంలో పలు సమస్యలను దిశ కమిటీ చైర్మన్ దృష్టికి తెచ్చారు.భద్రాచలం నియోజక వర్గం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై సంబంధిత శాఖల అధికారులు గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు వివరించాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని ఉద్దేశంతో 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేసిందని, తన భద్రాచలం నియోజకవర్గం లోనే 80 కోట్ల రూపాయల రుణమాఫీ జరిగిందని అన్నారు. జిల్లాలో కొత్త అభివృద్ధి కార్యక్రమాల పనులను త్వరితగతిగా ప్రారంభించాలని, ఎన్నడు లేని విధంగా విద్యపై ప్రభుత్వం అభినంద నిధులు కేటాయించిందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని పలు శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి మంత్రి సీతక్క చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుకు చర్యలు తీసుకుంటు న్నామని అని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో వివిధ శాఖల ద్వారా అమలవుతున్న పనుల పురోగతిలో అధికారులంతా సమన్వయంతో పని చేస్తూ ప్రగతి పనులు వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్లు మహేందర్ జీ (రెవెన్యూ), సంపత్ రావు (స్థానిక సంస్థలు), ఆర్డీఓ వెంకటేష్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు జిల్లా ప్రభాత వార్త,** కల్లెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చి అందించిన ప్రజా వినతులు, ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి స్వీకరించారు.ఈ రోజు ప్రజా వాణిలో మొత్తం 39 దరఖాస్తులు రాగా, భూ సమస్యలు, ఇతర సమస్యల కు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని, వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు.అనంతరం జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పూర్తి పార దర్శకంగా ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలని ప్రత్యే అధికారులకు ఆదే శించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## అఖిల భారత రైతు సంఘం నాయకులతో భేషరతుగా చర్చలు జరుపాలి

**మార్కెట్ పాలసీ పత్రాలు దగ్ధం**



**ములుగు, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశ వ్యాప్తంగా అఖిల భారత సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద రైతు సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మార్కెట్ పాలసీ పత్రాలు దగ్ధం చేయడం జరిగినది, ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు గుండెబోయిన చంద్రన్న,యండి అంజద్ పాష,భానోత్ నర్సింహ,యండి గఫూర్ గారలు మాట్లాడుతూ, డిల్లీ సరిహద్దుల వద్ద ధర్నా నిర్వహిస్తూ అరెస్టు అయి లక్సర్ జైలు నుండి నోయిడా, గ్రేటర్ నోయిడా రైతులంధరనీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు, పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని,జాతీయ వ్యవసాయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు తక్షణమే రైతు సంఘాలతో చర్చలు జరుపాలని డిమాండ్ చేశారు, రైతాంగానికి కనీస మద్దతు ధర కావాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేస్తున్న రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ ధల్లేవాల్, ప్రాణాలకు ఎలాంటి ముప్పు జరిగినా కేంద్ర ప్రభుత్వమే పూర్తిగా భాధ్యత వహించాలని ఆగ్రహం వ్యక్తం చేశారు, రైతు నాయకుల పై హత్యాయత్నం మరియు కుట్రకు భాధ్యులైన పోలీస్ కమిషనర్ లక్ష్మీ సింగ్ ఇతల పోలీసులప్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రైతు నాయకులు ముత్యాల రాజు, మాతంగి శ్యామ్ సుందర్,మర్రి స్వామి,సాంభూ నాయక్, విక్రం, సారయ్య, రవి,జె సుధాకర్, రాజు,రాజన్న, నాంపల్లి స్వామి,మాట్ల కొమురయ్య, రాజేందర్ రెడ్డి, సంపత్, సాంబయ్య, సాయిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తరగతి గదిలోనే విద్యార్థుల భవిష్యత్తు

**పేద విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఉపాధ్యాయులు కృషి చేయాలి**
**సీనియర్ జర్నలిస్టు నల్లబెల్లి సాంబయ్య**

**ములుగు, డిసెంబర్ 23, ప్రభాతవార్త,** తరగతి గదిలోని విద్యార్థుల భవిష్యత్తు ఉంటుందని ములుగు సీనియర్ జర్నలిస్ట్ నల్లబెల్లి సాంబయ్య అన్నారు. వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట మండల పరిషత్ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూత్రాల రవి అధ్యక్షతన సీనియర్ ఉపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం పర్యవేక్షణలో నల్లవెల్లి సాంబయ్య విద్యార్థులకు సుమారు రూపాయలు రెండు వేల విలువైన స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి తాళ్ల ప్రభాకర్ గ్రామ మాజీ సర్పంచ్ గట్టు కుమారస్వామి,కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి సర్వర్ అహ్మద్, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ కారుపోతుల యాదగిరి తో పాటు పలువురు గ్రామ పెద్దలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నిరుపేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు, రబ్బరులు, పలకలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడాలని వారి భవిష్యత్తును ఉత్తమంగా తీర్చే దిశలో కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గుండె యాదగిరి పోలోజు రాజమోళి, ఉపాధ్యాయులు సాంబయ్య సోనాలిక శ్రీ, అంగన్వాడీ ఆయా స్వరూప, స్కావెంజర్ లక్ష్మి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇండ్ల స్థలాలు పంపిణీ చేయలని దర్నా

..పేదలకు ఇంట స్థలాలిచ్చి పట్టించు కోవడం లేదని ద్వజం

..సిపిఎం పార్టిఆద్వర్యంలో ఆందోళనకు దిగిన వైనం

..కాటాపురంలో లబ్దిదారులు ఇండ్లస్థలాల వద్ద దర్నా

..తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన, వినతిపత్రం

**తాడ్వాయి ప్రభాతవార్త(డిశంబర్23)** మండలంలోని కాటాపురంలో ఇండ్లస్థలాలిచ్చిన పేదలు ఆందోళనకు దిగారు. గతేడాది కిందట ములుగు కలెక్టర్ 120 మందిపేదలను గుర్థించి ప్రభుత్వభూమిలో వీల్లకు పట్టాలను పంపిణిచేశారు. ఆకలెక్టర్ బదిలీఅయ్యారు ప్రభుత్వంమారింది. పేదలకిచ్చిన ఇండ్ల స్థలాలు పంపిణికి నోచుకోలేదు. ఏడాదిగడిస్తె ఆపట్టాకాగితం పనికి రాదు. ఈక్రమంలో లబ్దిదారులంతా గ్రామంలోని ఇండ్లస్తలాల వద్దకుచేరుకుని పట్టాలుచేతపట్టుకుని దర్నాకుదిగారు. సిపిఎం జిల్లా ల్లాకమిటివర్గసబ్యులు తుమ్మవెంకటరెడ్డి మాట్లుతు మీకుపట్టాలను జిల్లాకలెక్టర్ పంపిణిచేసెదాక నిద్రపోమని శపథంచేశారు. రెండెండ్లకాలంగా ఇదిగో, అదిగో అనికాలం వెల్లదీస్తున్నారని, ద్వజమెత్తారు. ఇండ్లలబ్దిదారుల అమాయకత్వాన్ని ఆసరాచేసుకుని ఆటాడిస్తున్నారని ఆరోపించారు. ఈవిషయాన్నితహశీల్దార్ దృష్టికి తీసుకెల్లుతామని తెలిపారు. పట్టించుకోకపోతె సిపిఎంపార్టీ ఆద్వర్యంరో టెంటువేసి నిరహరదీక్షకు సిపిఎపూనుకుంటుందని హెచ్చ రించారు. ఇండ్లలబ్ది దారులంతా మండల కేంద్రానికి వెల్లితహశీల్దార్ కార్యాయంలో డీ,టి కిసమస్యలతో కూడినవినతిపత్రం సమర్పించారు.



ఈసందర్బంగ సిపిఎం నేతవెంకట్ రెడ్డిమాట్లాడుతు పేదలకు ఇచ్చినఇండ్లస్థలాలు పంపిణి చేసెదాకా సిపిఎంపార్టీనిద్రపోదన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎంనేత పొదిల్లచిట్టిబాబు,,,దుగ్గిచిరంజీవి, మండల నాయకుడు మేస్త్రిశీను, బొప్పారపుబాబు, కాట,నర్సింగరావు, పల్నాటిరవి, రమేష్, గండుబిక్షపతి, దేశోజు లక్ష్మణచారి, నర్సింహమూర్తి, మహేష్, బొనగానిశీను, చెన్నంనర్సయ్య, మహిళలు అటికశీరిష, రమాదేవి, రేణుక, ఆకలాలమ్మ, వరమ్మ, పయ్యావులు స్వాతి, అటికి వెంకటేశ్వర్లు, దూలం అశోక్, పాషా, లబ్బిదారులుమరికొందరు పాల్గొన్నారు. టిఆర్ ఎస్ నేతలు సయ్యద్,రంగుసత్యం మరికొందరు,పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# కమలాపురం వినియోగ దారుల దినోత్సవము



*మంగపేట డిసెంబర్23, ప్రభాతవార్త*

మంగపేట మండలం కమలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ములుగు మరియు భూపాలపల్లి జిల్లా వినియోగదారుల సమాఖ్య అధ్వర్యం లో జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వినియోగదారుల అవగాహన చైతన్య కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా వినియోగదారుల సమాఖ్య అధ్యక్షుడు ప్రొఫెసర్ రతన్ సింగ్ ఠాగూర్ విద్యార్థులకు అవగాహన కల్పించారు.మన అవసరాల నిమిత్తం డబ్బులు చెల్లించి అనేక వస్తువులను,సేవలను పొందుతాము. సరియైన ధరకు సమానమైన విలువ కలిగిన వస్తువు కానీ,సేవను కానీ పొందాలి.అలా కాకుండా వస్తువులలో నకిలీ వస్తువులు, లోపభూయిష్ఠ సేవలు వినియోగదారులు ఎదుర్కొన్నప్పుడు న్యాయం పొందుటకు ఫిర్యాదు చేసే అవకాశం చట్టబద్ధత కలిగింది.గతంలో వినియోగ దారుల ఫోరంల స్థానంలో వినియోగదారుల కమీషన్లు ఏర్పడ్డాయి.2019 నూతన వినియోగదారుల హక్కుల చట్టం వినియోగదారులకు అనేక వెసులుబాటు కలిగించిందని,వస్తువుల ఎంపికలో,అసలు,నకిలీ,నాణ్యత విషయాలలో రాజీ పడకుండా సరియైన ధర చెల్లించి,అందుకు సమానమైన నాణ్యత గల వస్తువులను కొనుగోలు చేసుకోవాలని,ఏవైనా నాణ్యతా లోపాలు,సేవా లోపాలు, అసౌకర్యాలు కలిగినట్లైతే వినియోగదారుల కమీషన్ కు ఫిర్యాదు చేసి నష్ట పరిహారం పొందవచ్చని ప్రొఫెసర్ రతన్ సింగ్ అవగాహన పరిచారు.ఈ జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షులు చల్లగురుగుల మల్లయ్య, భూపాలపల్లి జిల్లా వినియోగదారుల మానిటరింగ్ సభ్యులు ఇప్పలపల్లి రమేష్, కమలాపురం హైస్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఉప్పుతల ప్రసాద్, ఉపాధ్యాయులు, కాసర్ల రమేష్, సిహెచ్ రాజేశ్వర్ రావు,వేణు మాధవరెడ్డి, డి. నరసింగరావు, లావణ్య, భూలక్ష్మి, మోలాలి , విధ్యార్థినీ, విధ్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభం

ప్రారంభించిన తాహసిల్దార్

**గోవిందరావుపేట ప్రభాతవార్త** దాతల సహకారంతో గోవిందరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని, మండల తాహసిల్దార్ సృజన్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ చంద్రకళ సోమవారం ప్రారంభించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి సృజన్ కుమార్ మాట్లాడుతూ , విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వసతి కల్పించేందుకు అధ్యాపకులు కృషి చేయడం అభినందనీయం అన్నారు. మౌలిక వసతులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు కష్టపడి చదవాలని సూచించారు. అదేవిధంగా గోవిందరావుపేట మండలంలో రైస్ మిల్లర్ దాతలు, గ్రామానికి చెందిన విద్యావేత్త ఎన్,ఆర్,ఐ. వీరపనేని డాంగే, సహృదయంతో, కళాశాలలో చదువుతున్న 200 మంది విద్యార్థులకు, మధ్యాహ్న భోజనం వసతికి సహకరించడం సంతోషకరమైన విషయమని అన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, దాతలు ముందుకు వచ్చి ఎలాంటి ఆటంకాలు లేకుండా మధ్యాహ్న భోజనం పథకం కొనసాగించేలా చూడాలని ప్రిన్సిపాల్ దాతలను కోరారు. దాతలు రైస్ మిల్లర్స్ రామకృష్ణ,సతీష్,



దేవరపల్లి శేఖర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ సిబ్బంది సహకారంతో మధ్యాహ్న భోజనాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజనానికి సహ కరించడం, అభినందనీయమని తెలిపారు,అనంతరం విద్యార్థులకు, మధ్యాహ్న భోజనం ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో,గ్రామానికి చెందినదాత వీరపనేని లక్ష్మీ సోమారెడ్డి,ఇంచార్జ ప్రిన్సిపాల్,శ్రీనివాస్, లెక్చరర్లు , విద్యార్థులు పాల్గొన్నారు,

## పాఠశాలలో ఘనంగా రైతు దినోత్స వేడుకలు

**గోవిందరావుపేట ప్రభాతవార్త** గోవిందరావుపేట మండల కేంద్రంలో సోమవారం నాడు వందన ఇంగ్లీష్ మీడియం పాఠశాల యందు రైతు విలువలను తెలియజేసేలాగా ఎంతో గొప్పగా రైతు దినోత్సవ వేడుకలు జరుపు కున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దేవరపల్లి సంతోష్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ,రైతుల ఔన్నత్యాన్ని ప్రవింబించేలా వందన స్కూల్ యందు పిల్లలతో రైతుల బాధలను ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లలతో నాటిక ల రూపంలో చూపించామని, పిల్లలకు రైతుల విలువలు తెలిసేలాగా సాంస్కృత కార్యక్రమాలు చేపట్టినామని, రైతే దేశానికి వెన్నుముకని రైతు లేనిదే దేశం లేదని రైతన్న చెమటోడ్చి కష్టపడిన పండించిన ధాన్యాన్ని అందరం ఆహారం లాగా తీసుకుంటున్నామని, పిల్లలకు తెలియజేసినారు. ఈ కార్యక్రమములో పిల్లలు ఎంతో చక్కగా నాటికలులో నటించాలని, మంచిగా నటించిన వారికి బహుమతులు ప్రధానం చేసినరని ప్రధానోపాధ్యాయులు డి సంతోష్ అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు పిల్లలు పాల్గొన్నారు.



ఏటూరునాగారం వార్త

## రీజినల్ సైన్స్ సెంటర్ ను సందర్శించిన విద్యార్థులు

ప్రభాత వార్త ఏటూరునాగారం:



మండలకేంద్రంలో నిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థులు సోమవారం విద్య వైజ్ఞానిక సందర్శనలో భాగంగా రీజినల్ సైన్స్ సెంటర్ వరంగల్, వేయి స్తంభాల గుడి, వరంగల్ కోట ప్రదేశాలను సందర్శించారు. ఈ సందర్భగా జీవశాస్త్ర ఉపాధ్యాయుడు పోడెం సమ్మయ్య మాట్లాడుతూ ఈ సందర్శనవలన విద్యార్థులు సైన్సు మరియు సాంఘిక శాస్త్రాల పైన ఆసక్తిని పెంపొందించుకుంటారు అని ప్రత్యక్ష సందర్శన ద్వారా విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించు కుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సులోచన, సరిత, శోభ, రాములు,రవి,శశిధర్ పాల్గొన్నారు

## గొత్తెల ఆరోగ్యం,,,,వైద్యుల లక్ష్యం

మొండ్యాలతోగును సందర్శించిన హెల్త్ అస్టెంట్

..ఇంటింటా సర్వే చేసి మలేరియ పరీక్షలు

..గొత్తెలకు మందులు పంపిని చేసి ఆరోగ్యస్థితి

**తాడ్వాయి ప్రభాతవార్త (23డిశంబర్)** అడవుల్లో నివశిస్తున్న గొత్తెకోయల ఆరోగ్యంకాపాడాలని,పైఅదికారుల ఆదేశాలమేరకు స్తానికహెల్త్ అస్టెంట్ జయరాం నాయక్ తాడ్వాయికి సమీపంలోని మొండ్యాలతోగును సంద ర్సించారు. గొత్తె కోయ కుటుంబాలలో ఆరోగ్యం ఏవిదంగా ఉందో అడిగి తెల్సుకున్నారు. చిన్నపిల్లలకు జలుబు ,పడిషం ఉంటె తగ్గెందుకు టానికులు ఇచ్చారు.పెద్దవాల్లకు ఆరోగ్యపరీక్షలు చేసిసీజనల్ వ్యాదులు రాకుండా వైద్యంచేశారు వాగునీళ్లతాగితె ఆరోగ్యంపాడవు తుందని తెలిపారు. వ్యక్తిగత ఆరోగ్యం పాటించాలని సూచించారు. వర్షాలుకరిస్తె చిన్నపిల్లలను బయటకు పంపవద్దని సూచించారు. పిల్లలనువాగుల వెంబడివదలకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. అంగన్ వాడివయస్సుగల పిల్లలని కేంద్రాలకు పంపిస్తె చదువుతోపాటు ఆరోగ్యసూత్రాలు చెప్పుతారనన్నారు.గొత్తెలునివసించేది అడవిప్రాంతం అయినందున మలేరియా, పీ ఎఫ్ సిబిఎస్, ఆర్ డీ టి సోకకుండా పెద్దలకు వాటిపైఅవగాహన కల్పించారు

## పసరా జిల్లా పరిషత్ హైస్కూల్లో ఘనంగా తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్

ప్రధానో ఉపాధ్యాయులు వన్నాల శ్రీనివాస్

గోవిందరావుపేట ప్రభాతవార్త తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నిత్యం ఉపయోగించే ఆహార పదార్థాలను విద్యార్థులకు పరిచయం చేయడానికి గాను తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్ ని పసర గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో సోమవారం ఘనంగా నిర్వహించినట్లు ప్రధానో పాధ్యాయులు వన్నాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో 61 రకాల ఆహార పదార్థాలను విద్యార్థులు తమ తల్లిదండ్రుల సహకారంతో తయారు చేసుకొని ఈ ఫుడ్ ఫెస్టివల్ లో పరిచయం చేయడం స్ఫూర్తిదాయకమని కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గోవిందరావుపేట మండల విద్యాధికారి గొంది దివాకర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, తెలంగాణ ప్రాంతంలో తీసుకునే ఆహార పదార్థాలు అన్నీ సమీకృత ఆహారాన్ని సూచిస్తున్నాయని ఈ విషయం ఫుడ్ ఫెస్టివల్ ద్వారా తెలిసిందని అయితే కల్తీ కి దూరంగా సహజ సిద్ధమైన ఆహార పదార్థాలతో ఇంట్లోనే వండుకోవాలని తద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలప్రధానోపాధ్యాయులు సోమారెడ్డి, తిరుపతయ్య, పూర్వ విద్యార్థుల సంఘం గౌరవ అధ్యక్షులు సూడి శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులు కాట్రగడ్డ సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి బొబ్బ క్రాంతి కుమార్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్యాలలో ఘనంగా కిసాన్ మేళ

<u>మహబూబాబాద్ రూరల్, డిసెంబర్23,ప్రభాతవార్త:</u> మహబూబాబాద్ మండలంలోని మల్యాల కృషి విజ్ఞాన కేంద్రంలో సోమవారం కిసాన్‌మేళను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జోన్ అటారి డైరెక్టర్ షేక్ మీరా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మల్యాల కెవికె సమన్వయ కర్త డాక్టర్ మాలతి ఆధ్వర్యంలో జరిగిన ఈ






కార్యక్రమంలో వారు మాట్లాడుతూ జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయిల్‌ఫామ్ తోటలను పండిస్తున్న రైతులను కొనియాడారు. అలాగే అధిక సాంద్రత ప్రత్తిలో రైతులు గోపాల్‌రెడ్డి, యాదగిరిలను కొనియాడారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు పంటలను సాగుచేసుకోవాలన్నారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాదించే విధంగా వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలవైపు దృష్టి సారించాలన్నారు. సరైన సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. యువ శాస్త్రవేత్తలు అన్ని వేళలో తొడుంటారని రైతులు ముందుకు వచ్చి నూతన టెక్నాలజిని అందిపుచ్చుకోవాలన్నారు. అనంతరం శాస్త్రవేత్త వెంకన్న యాసంగిలో సాగు చేసిన వరి రకాలు, యాజమాన్యం గురించి వివరించారు. శాస్త్రవేత్త వీరన్న తక్కువ విస్తీర్ణంలో అధిక మొక్కలు, అధిక దిగుబడి, రెండవ పంటగా పెసర, మినుము, నూనెగింజల పంటలను వెసుకోవచ్చని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల, డిహెచ్‌ఎస్‌వో మరియన్న ఆయిల్‌ఫామ్ పెంపకం, కూరగాయలు, వాణిజ్య పంటల గురించి వివరించారు. శాస్త్రవేత్త ప్రశాంత్ మామిడిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

**-ఉత్తమ రైతు అవార్డు గ్రహిత వల్లూరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ:** అధిక సాంద్రత వలన కలిగే లాభాలు, ఆయిల్‌ఫామ్ గురించి వివరించారు. జిల్లాలో మిర్చి అధికంగా పంట పండిస్తున్నందున మిర్చి తోట అడుగులో జనుము చల్లుకోవాలన్నారు. క్రిమిసంహారక మందులు వరి పొలంలో జిలుగు చల్లుకోవాలన్నారు. ఆయిల్ ఫామ్ తోటలో అంతర పంటలను సాగు చేసుకోవచ్చున్నారు. అదేవిధంగా ఆయిల్ ఫామ్ తోటలకు కొతుల, దొంగల బెడద ఉండదన్నారు. అనంతరం వల్లూరి కృష్ణారెడ్డిని ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిజెటిఎయు డైరెక్టర్ ఆఫ్ ఎక్స్‌టెన్షన్ జమునా రాణి, డాక్టర్ ఆర్ ఉమారెడ్డి, శాస్త్రవేత్తలు కిషోర్ కుమార్, రాంబాబు, క్రాంతికుమార్, మహబూబాబాద్ ఎడిఎ శ్రీనివాస్, విజయ్ చంద్ర, మహబూబాబాద్ ఏవో తిరుపతిరెడ్డి, వివిధ మండలాల ఎవోలు, ఏఈవో, అధిక సంఖ్యలో రైతులు పాల్గన్నారు.

# ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుండి కాపాడాలి

<u>సంగెం, డిసెంబర్, 23, ప్రభాతవార్త</u> సంగెం మండల పరిధిలోని తీగరాజుపల్లి గ్రామములో గల ఎన్టీఆర్ చౌరస్తాలోని కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని భూకబ్జాదారుల నుండి కాపాడాలని సోమవారం స్థానిక భూ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సంగెం మండల తాసీల్ధార్ రాజ్‌కుమార్, ఎంపీడీవో రవీందర్‌లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భూ పరిరక్షణ కమిటీ కన్వీనర్ కరుజుగుత్తా గోపాల్, తాజా మాజీ సర్పంచ్ కరుజుగుత్తా రమాగోపాల్, సొసైటీ డైరెక్టర్ సోలగుడి భాస్కర్ మాట్లాడుతూ స్థానిక గ్రామంలో ఎన్టీఆర్ చౌరస్తాలో గల సర్వే నెంబర్ (563) 1-23గుంటల ప్రభుత్వ భూమిలో ఆక్రమ నిర్మాణలతో పాటు చిరువ్యాపారాల పేరుతో ఒక్కొక్క వ్యాపారస్తులు రెండు గుంటల నుండి 4, 5, 6గుంటల వరకు స్థలాలను ఆక్రమించుకొని రేకుల షేడ్లతో పాటు పెద్ద కంటైనర్ ఏర్పాటు చేసుకోని షాపులు నిర్వహిస్తున్నారని వారు ఆరోపించారు. ఇట్టి



దానిపై పరిరక్షణ కమిటీ ఇటీవల జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని దీనిపై స్పందించిన వరంగల్ జిల్లా కలెక్టర్, డిఎల్‌పిఓను తీగరాజుపల్లికి పంపించారని దీనితో డిఎల్‌పిఓ వచ్చి ఎన్టీఆర్ చౌరస్తాలో ఉన్న ప్రభుత్వ భూమి చుట్టూ ఉన్న సరిహద్దులను పరిశీలించిన పిమ్మట షాపులు షెడ్ల నిర్మాణాలు ప్రభుత్వ భూమిలో ఉన్నట్లుగా గుర్తించారని వీటిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని డిఎల్‌పిఓ హామీ ఇచ్చారని తెలిపారు. దీనితో రెవెన్యూ అధికారుల ద్వారా వ్యాపారస్తులకు నోటీసులు కూడా ఇవ్వడం జరిగిందని అందుకు వ్యాపారస్తులు ఖాళీ చేయడం లేదని అన్నారు. ఇట్టి విలువైన భూమిపై అధికారులు స్పందించడంలో నిర్లక్ష్య వైఖరి వహించినట్లయితే గ్రామంలో పెద్ద ఎత్తున అలజడులు జరిగే అవకాశాలు పొంచి ఉన్నాయని తెలిపారు. దీనిపై నియోజకవర్గ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడి కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిచో రెవెన్యూ కార్యాలయం ముందు, కలెక్టర్ కార్యాలయం ముందు రిలే నిరాహర దీక్షలు చేపడుతామని వారు తెలిపారు. కమిటీ సభ్యులు ఇటికాల రాములు, గుండ నాగమురళీ, ముత్యాల ఉప్పలస్వామి, ఎస్. ప్రవీణ్, మహిళా సంఘాల నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా త్రిపడి సహిత అయ్యప్ప మహా పడిపూజ

**అయ్యప్ప పాటలు భజనలతో దద్దరిల్లిన పిన్ని వారి వీధి**

**మహా పడిపూజకు 3వేలకు పైగా విచ్చేసిన భక్తులు**

**కార్పొరేటర్ గందె కల్పన నవీన్ కుమార్**

<u>ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్</u> వరంగల్ నగరం లోని అయ్యప్ప సుమాంజలి శ్రీ అయ్యప్ప శబరిమలై సేవ పరపతి సంఘం ఆధ్వర్యంలో 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ కుమార్ దంపతుల చేతుల మీదుగా పిన్న వారి వీధిలో ఫల పుష్ప అలంకరణలో 39వ సారి మహా పడిపూజ త్రిపడి సహిత అన్న ప్రసాద వితరణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. అయ్యప్ప నామస్మరణం, పాటలు భజనలతో పిన్న వారి వీధి మారుమోగింది. . ఈ సందర్భంగా గురుస్వాములతో కలిసి గందె నవీన్ కుమార్ అయ్యప్ప స్వామి పేటతుళ్ళి ఆడుతూ



స్వామి వారిని పడి మండపానికి తీసుకొచ్చి అత్యంత నియమ నిష్ఠలతో అయ్యప్ప స్వామికి పంచామృతాలు, వివిధ రకాల పండ్లు, పూలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ విచ్చేసి పూజలో పాల్గొనగా వారిని గందె నవీన్ శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఈ మహా పడి పూజాలో సుమారు 3వేల మంది భక్తులు భక్తి పారవశ్యంలో మునిగితేలారు. తదనంతరం అయ్యప్ప స్వాములకు వివిధ రకాల పిండివంటలతో బీక్ష, ప్రజలకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా మహా పడిపూజకు సహకరించిన మెడికల్ కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్, మార్వాడి సమాజ్, బులియన్ మర్చంట్, పలు వర్తక వ్యాపార సంఘాల ప్రతినిధులకు సభ్యులకు గందె నవీన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు, బిజెపి నాయకులు, కార్పొరేటర్లు, వర్తక వ్యాపారస్తుల తోపాటు పెద్ద ఎత్తున భక్తులు నగర ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులైన వారికే ఇందిరమ్మ ఇల్లు

**-ఎమ్మెల్యే కోరం కనకయ్య**

<u>బయ్యారం, డిసెంబర్23, ప్రభాతవార్త:</u>



బయ్యారం మండలంలో అర్హులైన వారు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవాలని అధికారుల పర్యవేక్షణ మేరకు ఇందిరమ్మ ఇల్లు వస్తాయని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు. సోమవారం బయ్యారం ఎంపిడివో కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇల్లు ఇంటి నిర్మాణ నమూనాకు ఎమ్మెల్యే భూమిపూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల వారు ఇంటి నిర్మాణం కోసం 70,80గజాల స్థలం ఉండాలన్నారు. ఇంటి నిర్మాణానికి నోచుకొని వారు ఇందిరమ్మ ఇల్లు పేరుతో 5లక్షల రూపాయలను నాలుగు విడుతలుగా లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఎలాంటి అక్రమాలకు తావులేకుండా ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా హౌసింగ్ అధికారుల పర్యవేక్షణలో పనులు ప్రారంభించి ఇందిరమ్మ ఇల్లు లబ్ధి పొందాలన్నారు. అనంతరం మండలకేంద్రంలోని సొసైటి ఆధ్వర్యంలో రామచంద్రాపురం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రైతులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రంలో సుమారుగా పదివేల బస్తాలు కాంటాలు నిర్వహించి గన్ని బస్తాలను సంబందిత జిల్లా అధికారులు మిల్లర్లకు ఆర్‌ఓఆర్ ఇచ్చి జాప్యం లేకుండా ధాన్యం తరలించాలని లేనియెడల మార్కెట్ గిడ్డంగిలో ధాన్యం డంపు చేయాలని సూచించారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని జిల్లా జాయింట్ కలెక్టర్‌ను ఫోన్ ద్వారా ఆదేశించగా దీంతో అధికారులు తక్షణమే ధాన్యం తరలించేందుకు ఏర్పాట్లు చేస్తామని జిల్లా జెసి ఎమ్మెల్యేకు హామి ఇచ్చారు. గంధంపల్లిలో డాక్టరేట్ పొందిన కల్పనాదేవిని కలసి అభినందించారు. అదేవిధంగా ఇటీవల మృతిచెందని ఈసం రవి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ రాజయ్య, ఎఈలు జగదీష్, లాల్‌సాబ్, సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, సొసైటి డైరెక్టర్ తిరుమల ప్రభాకర్‌రెడ్డి, భూక్య ప్రవీణ్‌నాయక్, నాగమణి, వెంకటపతి, గణేష్, మంగిలాల్, శ్రీనివాస్, ఉపేందర్, రవి, బాబా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పేషంట్‌లకు సకాలంలో వైద్యం అందించాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**



<u>మహబూబాబాద్, డిసెంబర్23, ప్రభాతవార్త:</u> మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి వచ్చే పేషంట్‌లకు సకాలంలో వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. సోమవారం ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న డయాలసిస్ కేంద్రం, ఫార్మసి, ఇన్ పేషంట్ల వార్డులు, సాధారణ వార్డులు తిరుగతూ పేషంట్లను సౌకర్యాల గుర్చి ఆరా తీశారు. అత్యవసర పరిస్థితుల్లో వచ్చే వారికి వైద్యం అందించాలనా్రను. ఆసుపత్రికి వచ్చే వారితో ఆప్యాయంగా మాట్లాడాలన్నారు. ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళ శక్తి క్యాంటిన్‌ను తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చే పేషంట్లకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఆసుపత్రిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటూ సమయపాలన పాటించాలని సూచించారు. వారి వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీష్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గఫార్, సిబ్బంది ఉన్నారు.

# ఏసుక్రీస్తు బోధనలు సర్వమాన వాళికి మార్గదర్శకాలు

**రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**
**క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథులుగా మంత్రి హాజరైన**
**మేయర్ గుండు సుధారాణి,**
**కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి కేక్ కట్ చేసి,**
**పాస్టర్లకు దుస్తులు పంపిణీ చేసిన మంత్రి**



**ప్రభాత వార్త వరంగల్ కలెక్టరేట్** ఏసు క్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకాలు అని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ అన్నారు. సోమవారం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో వరంగల్ ఓ సీటీలోని మంత్రి క్యాంప్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరై నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, పాస్టర్లలతో కలిసి క్రిస్మస్ వేడుకల కేక్ కట్ చేసి, నియోజక వర్గంలోని వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పాస్టర్ లందరికీ మంత్రి తన సొంత ఖర్చుతో దుస్తులను పంపిణీ చేసి అనంతరం ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ క్రీస్తు బోధనలు ఒక మతానికి సంబంధించినవి కావని యావత్తు మానవాళికి మార్గదర్శకత్వం చేసేవి అని తెలిపారు. ఏసుక్రీస్తు మనుషులను అందరిని ప్రేమించాలి, మార్గంలో నడవాలి, సేవా భావంతో మెలగాలని అన్న క్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆచరణీయమన్నారు. అన్ని మతాల సారాంశం మానవత్వమేనని ప్రపంచానికి బోధించిన శాంతి దూత యేసు అని అన్నారు. ఈ సందర్భంగా లేబర్ కాలనీ సిబిస్సి చర్చి అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేసిన కోటి రూపాయల నిధుల జీవో ప్రతిని మంత్రి పాస్టర్లకు అందజేశారు. క్రిస్టియన్ మైనార్టీల సర్వతో ముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని మంత్రి తెలిపారు. దేశంలో సర్వ మతాలకు రక్షణ కల్పించడమే తెలంగాణ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్ని జిల్లాల్లో క్రిస్మస్ వేడుకలు అధికారికంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. గతంలో ఎన్నడు లేని విధంగా చర్చిల నిర్మాణానికి మరమ్మత్తులు ఆధుం నీకరణకు, మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసు కుంటున్నదని అన్నారు. క్రైస్తవుల సంక్షేమం కోసం తన వంతు పూర్తి సహకారం ఉంటుందని ఏ ఆపద వచ్చిన అండగా ఉంటానని చెప్పారు. క్రైస్తవ సోదరులు వెల్ఫేర్ సొసైటీ ఏర్పాటు చేసుకున్నట్లయితే వారికి మెడికల్, గ్రూప్ ఇన్సూరెన్స్ కొరకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను సూచించారు. ఈ సందర్భంగా పాస్టర్లు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రి కొండ సురేఖతోపాటు మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పాల్గొని ప్రజలకు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు. తెలియజేశారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ అన్ని మతాల సారాంశం మానవసేవయే మాధవసేవయని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో క్రిస్మస్ వేడుకలను అధికారిగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జి డబ్ల్యు ఎం సి వ్యాప్తంగా ఉన్న 220 చర్చలను విద్యుద్దీకరించడంతోపాటు శానిటేషన్, జంక్షన్లో వద్ద స్టార్ల ఏర్పాటు చేస్తున్నట్లు మేయర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూవినయం, కరుణను ఆచరాత్మకంగా చూపించిన వ్యక్తి ఏసుక్రీస్తు అని కొనియాడారు. జిల్లాలో వేడుకలు ఘనంగా నిర్వహించుటకు అధికారులు క్రైస్తవ సంఘాలు పాస్టర్లతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మన చిన్నతనంలోనే జీవితంలో నైతిక విలువలు పాటించితే శాంతా క్లాస్ బహుమతులు ఇస్తారని చెప్పేవారని గుర్తు చేశారు. దేశ సంతోష సూచిక వినయం కరుణ ద్వారానే నిర్ధారించడం జరుగు తుందన్నారు. సోదరాభావం వినయ కరుణతో సంతోషంగా మనమందరం జీవించవచ్చున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విందులో క్రైస్తవులకు మంత్రి స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమం లో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద కార్పొరేటర్లు గుండు చందన పూర్ణ చందర్, పల్లం పద్మ, భోగి సువర్ణ, బైరబోయిన ఉమ, సురేష్ జోషి, చింతాకుల అనిల్ కుమార్, పోశాల పద్మ, కావేటి కవిత, మరుపల్ల రవి, బాల్నే సురేష్, సోమిశెట్టి ప్రవీణ్ కుమార్, ఫుర్ఖాన్, జిల్లా మైనార్టీ, బీసీ సంక్షేమ అధికారులు పుష్పలత, రమేష్ తహసిల్దార్లు ఇక్బాల్, నాగేశ్వరరావు, వివిధ క్రీస్తవ సంఘాల పాస్టర్లు జగ్జీవన్ బాబ్జి, పి ఆర్ సల్మాన్, దీన్ దయాల్, ప్రేమ అరుణ్, ఫాస్టర్లు, క్రైస్తవ సోదర సోదరిమణులు తదితరులు పాల్గొన్నారు.

# దేశాన్ని ఆర్థికంగా బతికించింది పివి

**నవోదయ విద్యాలయ ఏర్పాటుకు కృషి చేస్తా:**
**మంత్రి పొన్నం ఈసారి భారతరత్నకు పివి కనిపిస్తున్నాడు**
**: ఎమ్మెల్సీ వాణిదేవి**



**భీమదేవరపల్లి డిసెంబర్ 23 ప్రభాతవార్త:** దేశాన్ని ఆర్థికంగా బతికించింది పివి అని బిసి రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం రోజున పివి స్వగ్రామం వంగరలో పివి వారసులు అయినా పీవీ ప్రభాకర్ రావు అధ్యక్షతన పివి 20వ వర్థంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరై పి వి.విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించా నంతరం వారు మాట్లాడుతూ మాజీ ప్రధాని పివి అత్యంత స్నేహి తుడైన చొక్కా రావు ద్వారా ఎన్ఎస్ఈ జిల్లా అధ్యక్షునిగా ఉండి గతంలో పీవీ జన్మదిన వేడుకలు స్వగ్రామంలో నిర్వహించామని గుర్తు చేశారు. వంగర గ్రామాన్ని దేశానికి చూపించిన తీరును స్ఫూర్తిగా తీసుకొని హుస్నా బాద్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దారని హామీ ఇచ్చారు. వంగర గడ్డపై పివి పుట్టడం అదృష్టంగా భావిస్తున్నామని పివి చివరి క్షణాల్లో వంగర చెరువు కట్ట ఆలోచించాలని చెరువు కట్ట నుఅభివృద్ధి పరుస్తారని అన్నారు. నవోదయ విద్యాలయాన్ని వంగర గ్రామంలో ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వంతో చర్చించానని ఈ విద్యాలయా ఏర్పాటు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అసంపూర్తిగా ఉన్నపివి స్మృతి వన నిర్మాణ పనులు త్వరలోనే పూర్తి చేస్తానని వచ్చే సంవత్సరం జరిగే పీవీ వేడుకలను స్మృతి వనంలోనే జరుపు కుంటామని అన్నారు. అనంతరం ఎమ్మెల్సీ వాణి దేవి మాట్లాడుతూ వంగరలో చెట్టు పుట్ట ఇరుగుపొరుగుదలని గుర్తు చేసుకుంటూ భావోద్వే గానికి గురవుతున్నారని అన్నారు. భారతదేశంలో భారతరత్న మరోసారి ఇవ్వాలను కుంటే పీవీపే కనిపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, హనుమకొండ సిపి అంబీర్ కిషోర్ జూ, పివి మదన్మోహన్, ఒడతల ప్రణవ్, సిద్దిపేట జిల్లా గ్రంధాలయ చైర్మన్ కెడమ్ లింగమూర్తి, మాజీ సర్పంచ్ ఆలూరి రజిత, జిల్లా మండల అధికార అధికారులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు పివి అభిమానులు వంగర గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మార్వో కార్యాలయం ముందు దళితుల నిరసన

**నడకూడ, ప్రభాతవార్త:** నడికూడ మండలంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు నడికూడ గ్రామానికి చెందిన దళితులు నిరసన తెలిపారు. వారు తెలుపుతున్న వివరాల ప్రకారం మండల కేంద్రంలోని సర్వే నంబర్ 10లో దళితులకు ఇచ్చిన ప్రభుత్వ భూమిని ఎమ్మార్వో కార్యాలయం కోసం ఇవ్వడం జరిగింది. మాతో పాటు గ్రామానికి చెందిన చొక్కారావు కూడా తన భూమిని కార్యా లయానికి రాసి ఇచ్చారు కాని భూమి ఇవ్వలేదని వారు ఆరోపిస్తు న్నారు. కార్యాలయానికి ఇచ్చిన భూమిని సర్వే చేసి చూపించాలని వారు అధికారులకు వినతి ఇచ్చినట్టుగా తెలిపారు. కాని అధికారులు కూడా వారికే సానుకూలంగా ఉన్నారని ఆరోపిస్తూ మాకో న్యాయం వారికో న్యాయమా అని ఎమ్మార్వో కార్యాలయం ముందు వారు నిరసన వ్యక్తం చేశారు. దీనిపై నడికూడ ఎమ్మార్వో నాగరాజుకు వివరణ కోసం ఫోన్ చేయగా అన్ని వివరాలు తెలియజేస్తామని చెప్పడం జరిగింది.



# త్వరగా ప్రజా విజ్ఞప్తులకు పరిష్కారం చూపండి

**ప్రభాత వార్త వరంగల్ కలెక్టరేట్**



బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే ప్రజల నుండి ఫిర్యాదుల స్వీకర వేగవంతం గా ప్రజా విజ్ఞప్తులకు పరిష్కారం చూపాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని జీ డబ్ల్యు ఎం సి ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ పాల్గొని వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధి కారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా1.ఇంజనీరింగ్....15 2.హెల్త్ సానిటేషన్.....05 3.ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)...06 4.టౌన్ ప్లానింగ్....51 5. మంచినీటి సరఫరా.......01 మొత్తం = 78 గా అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్ చంద్ర సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి హెచ్ ఓ రమేష్ బయాలజిస్ట్ మాధవ రెడ్డి డి ఎఫ్ ఓ శంకర్ లింగం ఇన్చార్జి సి పి రవీందర్ రాడేకర్ ఎం హెచ్ ఓ డా.రాజేష్ పన్నుల అధికారి బిర్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వైకల్యం అనేది శరీరానికే కాని మనస్సుకు కాదు..

**ములుగు జిల్లా ప్రభాత వార్త,** సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని దివ్యాంగుల దినోత్సవ వేడుకలకు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, కలెక్టర్ దివాకర టి.ఎస్, ఐటిడిఏ పిఓ చిత్రా మిశ్రా, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ లతో కలిసి మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వైకల్యం అనేది శరీరానికే కాని మనస్సుకు కాదని, దివ్యాంగులు సాదారణ వ్యక్తుల కంటే ఎంతో అసాధారణ ప్రతిభావంతులు అన్నారు. వారు దృష్టి పెడితే సాధించనిది ఏదీ లేదని కొనియాడారు. దివ్యాంగులు గొప్ప త్యాగ గుణం కలవారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వారి అభివృద్ధికోరకు ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తుందని, వారు ఆత్మస్థైర్యంతో పైకి ఎదగాలని, వాళ్ళ కాళ్లపై వారు నిలబడేలా వారికి ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి ప్రభుత్వం ఒక ఆన్లైన్ జాబ్ పోర్టల్ ను కూడా ప్రారంభించడం జరిగిందని అన్నారు. అలాగే ప్రభుత్వం ద్వారా దివ్యాంగులకు ట్రై సైకిళ్ళు, బైక్ లు, లాప్ టాప్ లు, వినికిడి యంత్రాలు వంటి వివిధ ఉపకరణాలను అందించడం జరుగుతుందని, అందులో భాగంగా అలింకో సంస్థ ద్వారా దాదాపు 63 లక్షల రూపాయల విలువచేసే సహాయ పరికరాలను కూడా మంజూరు చేయడం జరిగిందని అన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా కట్టుబడి ఉందని, వారికి కేటాయించిన కోటా ప్రకారం అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు ఉద్యోగాల్లో రిజర్వేషన్ అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంటరీ సభ్యులు బలరాం నాయక్ మాట్లాడుతూ దివ్యాంగులు ప్రభుత్వం ద్వారా అందించే పథకాలను, సహకారాన్ని అందిపుచ్చుకొని అందరికీ స్ఫూర్తిదాయకంగా ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ దివ్యాంగులు ఈ సమాజానికి ఎంతో విలువైన ఆస్తి అని వారి ఎదుగుదలకు సహకరించాల్సిన భాధ్యత సమాజంలో అందరిపైనా ఉందని అన్నారు. దివ్యాంగులలో ఆత్మ స్థైర్యం నింపేలా, వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు జిల్లా స్థాయిలో దివ్యాంగులకు క్రీడలను నిర్వహించడం జరిగిందని అన్నారు. అనంతరం మంత్రి సీతక్క దివ్యాంగుల క్రీడల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించిన విజేతలను సన్మానించి వారికి బహుమతులు అందజేశారు. అదేవిధంగా దివ్యాంగుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఆయా సంఘాల జిల్లా, రాష్ట్ర స్థాయి భాద్యులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు మహేందర్ జీ (రెవెన్యూ), సంపత్ రావు (స్థానిక సంస్థలు), ఆర్డీఓ వెంకటేష్, డి డ బ్లు ఓ శిరీష, దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దబోయిన శ్రీనివాస్, సంఘం రాష్ట్ర మరియు జిల్లా భాద్యులు పూజారి మాణిక్యం, విహెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు చంద్రమోళి, జిల్లా స్థాయి అధికారులు, సూపర్వైజర్లు, డిసిపిఓ ఓంకార్, డిసిపియు సిబ్బంది, మహిళా సాధికారత కేంద్రం డి ఎం సి రమాదేవి, సిబ్బంది, సిహెచ్ఎల్ కోఆర్డినేటర్ నరేష్, సిహెచ్ఎల్ సిబ్బంది, సఖి కేంద్రం సీఏ లావణ్య, సిబ్బంది, దివ్యాంగుల సంఘం ప్రతినిధులు, జిల్లాలోని దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి నిర్వహణపై దృష్టి సారించాలి

**- జనవరి 8కల్లా పొలాలకు నీటిని అందించాలి**

**- సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ఈ రబీసీజన్‌లోనే స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలోని చిట్టచివరి ఆయకట్టు వరకు నీరుఅందించాలని, అందుకు అనుగుణంగా నీటి పారుదలశాఖ అధికారులు పనిచేయాలని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్‌లతో కలిసి ఎమ్మెల్యే కడియంశ్రీహరి స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి సంబంధించి దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టుకింద భూసేకరణ ప్రక్రియ, సిల్ట్ తొలగింపు, యసంగికి పంటపొలాలకు నీరుఅందించడం కోసం చేపట్టిన పనుల పురోగతిపై తహసీల్దార్లు, సీఈలు, ఏఈలు, డీఈలు, ఈఈలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోఉన్న దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టుకింద గల భూసేకరణ ప్రక్రియ సత్వరమే పూర్తికావాలని, యాసంగిలో పంటలకు అన్నిరిజర్వాయర్‌ల కింద ఉన్న చెరువుల్లో నీటిని నింపేందుకు తప్పనిసరిగా కృషి చేయాలని, రెండో పంట వరకు రైతుల పొలాలకు నీరుఅందించాలని, రిజర్వాయర్, చెరువుల్లో ఏర్పడిన గుర్రపుడెక్క, పేరుకుపోయిన చెత్తచెదారాన్ని తొలగించాలని, అశ్వరావుపల్లి రైట్ మెయిన్ కెనాల్, ధర్మసాగర్, నవాబుపేట, ఉప్పుగల్లు తదితర కెనాల్ పనులను వేగవంతంచేసి త్వరగా పూర్తిచేయాలని, నాలుగుపంపుల ద్వారా రిజర్వాయర్‌లలో నీటిని నింపాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నీటినివృథాగా పోనివ్వొద్దని, జనవరి 8కల్లా నియోజకవర్గ పరిధిలోని పొలాలకు నీటిని అందించాలని, అధికారులు సివిల్‌వర్క్‌లపైనే కాకుండా మెయింటనెన్స్, నీటి నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. అంతకుముందు దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు కింద ఫేస్3లోని ప్యాకేజీ 6,7,8 పునరుద్ధరణ పనుల వారీగా క్షుణ్ణంగా సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్యారెడ్డి, నియోజకవర్గ తహసీల్దార్ లు, సీఈలు, ఏఈలు, డీఈలు, ఈఈలు, తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పుల, తరిగొప్పుల, లింగాలఘణపురం

## ప్రొబేషనరీ ఎస్‌హెచ్‌ఓగా మునన్ భట్ ఐపీఎస్

*జనగామ టౌన్, డిసెంబరు 23 ప్రభాతవార్త :*



జనగామ పట్టణ ఎస్‌హెచ్‌ఓగా ట్రైనింగ్‌లో భాగంగా మునన్ భట్ ఐపీఎస్ సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈసందర్భంగా జనగామ ఏసీపీ కె.పార్థసారథి, సీఐ పి.దామోదర్‌రెడ్డిలు ఆయనకు స్వాగతం పలికి పూలబొకేలు అందచేశారు. 2023ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన మునన్ భట్ జనగామ ఎస్‌హెచ్‌ఓగా సోమవారం నుంచి 2025, జనవరి 1వ తేదీవరకు ప్రొబేషనరీ ఎస్‌హెచ్‌ఓగా విధులు నిర్వహిస్తారు.

## ఎర్త్ ఫౌండేషన్ సేవలు విద్యార్థులకు ఒకవరం

**- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

*జనగామ టౌన్, డిసెంబరు 23 ప్రభాతవార్త :*



ఎర్త్ ఫౌండేషన్ సేవలు జనగామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఒక వరంలాంటిదని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. సోమవారం జనగామ జిల్లాకేంద్రంలో రైల్వే స్టేషన్ దగ్గర గల ప్రభుత్వఉన్నత పాఠశాలలో ఎర్త్ ఫౌండేషన్ స్కిల్స్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. స్కిల్స్ ప్రోగ్రాంలో భాగంగా జనగామ జిల్లాలో వేయిమంది ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్స్, సైన్స్ ఆన్ వీల్స్, మోటీవేషన్ క్లాసెస్, స్పోర్ట్స్‌లో శిక్షణ అందించనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఎర్త్ ఫౌండేషన్ జనగామ జిల్లాలో కర్యక్రమాలు ప్రారంభించడం జనగామ విద్యార్థులకు ఒక వరంలా అద్భుత అవకాశం అని, విద్యార్థులు ఎర్త్ ఫౌండేషన్ నేర్పించే అన్నిఅంశాలు శ్రద్ధతో నేర్చుకోవాలని తెలియచేశారు. ఎర్త్ ఫౌండేషన్ సేవలను జనగామ జిల్లాలో మరిన్ని పాఠశాలల్లో విస్తరింప చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ మంగళంపల్లి రాజు మాట్లాడుతూ జనగామ జిల్లాలో ఎర్త్ ఫౌండేషన్ ప్రారంభించి మమ్మల్ని ప్రోత్సహించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రాబోయేరోజుల్లో ఎక్కువమంది విద్యార్థులకు ఫౌండేషన్ సేవలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం కృష్ణమూర్తి, ఎర్త్ ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ బుడ్డ ఆంజనేయులు, తుంగ కౌశిక్, కౌన్సిలర్లు, దయాకర్ ముదిరాజ్, సురేష్‌రెడ్డి, పానుగంటి ప్రవీణ్, సోషల్‌మీడియా ఇంచార్జి రాజకుమార్ ఆర్.యాకుబ్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ విద్యార్థినిలకు బ్లాంకెట్ల పంపిణీ

*జనగామ రూరల్, డిసెంబరు23 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చలిపెరుగుతున్న కారణంగా సరఫరా చేసిన బ్లాంకెట్లను జనగామ మండలం చౌడారం గ్రామంలోగల కేజీబీవీ విద్యార్థినులకు బ్లాంకెట్లను పంపిణీ చేశారు. సోమవారం జరిగిన పంపిణీ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాజేందర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంపత్, ఏపీఓ, పంచాయితీ సెక్రెటరి రాజు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినిలు ప్రభుత్వం అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకొని మంచిగా చదువుకొని సమాజంలో ఉన్నతంగా ఎదగాలని, భవిష్యత్తులో మంచి స్థానాల్లో ఉండాలని విద్యార్థినిలకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

*పాలకుర్తి, డిసెంబరు 23 ప్రభాతవార్త :*




పాలకుర్తి మండలకేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆరోరాష్ట్ర మహాసభల పోస్టర్‌ను మండల విద్యాధికారి పోతుగంటి నరసయ్య సంఘం నాయకులతో కలిసి సోమవారం విద్యావనరుల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా సంఘం మండలఅధ్యక్షుడు వీరమళ్ళ బాబయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలప్రధాన కార్యదర్శి చిదురాల రమేష్ మాట్లాడుతూ జీవో 317బాధితులకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తోటవెంకట్, జిల్లా అకాడమిక్‌సెల్ కన్వీనర్ నేతికొండయ్య, గుగులోతు బలరాం, ముషీర్‌ఖాన్, మండలఉపాధ్యక్షురాలు పద్మ, ట్రెజరర్ తమ్మి మధు, నీలకంఠం, డి.రాములు, గంధసిరిప్రసాద్ ఉపాధ్యక్షులు కూటిగంటి శ్రీనివాస్, అన్నపూర్ణ, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పీవీ నరసింహారావు వర్ధంతి

*పాలకుర్తి, డిసెంబరు23 ప్రభాతవార్త :*

మహనీయుల ఆశయసాధన దిశగా ప్రజా ప్రభుత్వంపని చేస్తుందని కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గం బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ అన్నారు. సోమవారం పాలకుర్తిలో మాజీప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి వేడుకను నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. ఈసందర్భంగా పీవీ చిత్రపటానికి వారు పూలమాలవేసి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మండలకాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, మండలప్రధాన కార్యదర్శి బైరుభార్గవ్, యూత్‌కాంగ్రెస్ మండలఅధ్యక్షులు మాదాస్ హరీష్, మైనార్టీ మండల అధ్యక్షులు మహమ్మద్ సలీం, పాలకుర్తిమండల కాంగ్రెస్‌పార్టీ మహిళా అధ్యక్షురాలు బండిపెల్లి మణెమ్మ, మాజీ సర్పంచ్ మజ్జిగ శ్రీశైలం, సీనియర్ నాయకులు పెనుగొండ రమేష్, ఎడవెల్లి సోంమల్లయ్య, పట్టణ కార్యదర్శి పన్నీర్ వెంకన్న, మజ్జిగ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.




## వీవర్స్‌కాలనీ విద్యార్థులకు కోస్టాగ్రూప్స్ వారి చేయూత

*జనగామ కల్చరల్, డిసెంబరు 23 ప్రభాతవార్త :*




జనగామ పట్టణంలోని వీవర్స్ కాలనీ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్) విద్యార్థిని విద్యార్థులకు కోస్టా వారు చేయూత అందించారు. ఈసందర్భంగా సోమవారం జరిగిన ఈకార్యక్రమంలో కోస్టా గ్రూప్స్ హెచ్‌ఆర్ మేనేజర్ వెన్నెసా, తెలంగాణ ప్రతినిధి టి.శ్రీధర్ ఇతర సభ్యుల సహకారంతో స్థానిక కౌన్సిలర్ గుర్రం భూలక్ష్మీ నాగరాజు, వై.కృష్ణ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన స్కూల్ బెల్టులు, టై, నోట్‌పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్ ఇతర సామాగ్రితోపాటు పండ్లు అందచేశారు. ఈసందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు సంస్థ సహకారానికి ధన్యవాదాలు తెలుపుతూ సంతోషం వెలిబుచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, కౌన్సిలర్, కోస్టా గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాలవ్యానును ఢీకొట్టిన వరికోత మిషన్

**-పాలవ్యాను డ్రైవర్‌కు గాయాలు**

**-పరారిలో వరికోత మిషన్ డ్రైవర్**

*గార్ల, డిసెంబర్23 ప్రభాతవార్త:*

వరికోత మిషన్ పాలవ్యానును ఢీకొట్టిన ప్రమాదంలో నుజ్జు అయిన పాలవ్యాను ముందు భాగం, డ్రైవర్‌కు గాయాలైన సంఘటన మండలంలో సోమవారం తెల్లవారు జామున జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తెల్లవారు జామున ఓపాలకంపెనీకి చెందిన పాలవ్యాను ఖమ్మం నుండి బయలుదేరి డోర్నకల్, గార్లలో పాలడెలవరి చేసి గార్ల నుండి గంధంపల్లి వైపుగా వెళ్తున్న క్రమంలో మండల పరిధి సీతంపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల సమీపంలో గందంపల్లి వైపు నుండి వస్తున్న వరికోత మిషన్ ఢీకొట్టడంతో పాలవ్యాను ముందు భాగం నుజ్జునుజ్జు కావడం జరిగిందని తెలిపారు. గాయాల పాలైన పాలవ్యాను డ్రైవర్‌ను వ్యాను నుండి బయటకు తీసుకవచ్చి హుటాహుటీనా మహబూబాబాద్ ఆసుపత్రికి తరలించడం జరిగిందని పెర్కొన్నారు. వరికోత మిషన్ డ్రైవర్ అజాగ్రత్తగా, అతివేగంగా నడిపి పాలవ్యాను డ్రైవర్‌గా పనిచేస్తున్న మా బాబు తోట రమేష్‌కు తీవ్రగాయాలు, వ్యాను నుజ్జునుజ్జుకు కారకుడై పరారిలో ఉన్న వరికోత మిషన్ డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని ధరఖాస్తులో పెర్కొంటు పాలవ్యాను డ్రైవర్ తోట రమేష్ తల్లి తోట పద్మ పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్సై షేక్ రియాజ్‌పాష తెలిపారు.

# రైతులకు మొండి చేయి చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం

*నల్లబెల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త*

గత వారం రోజులుగా సాగినటువంటి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలలో ఎంతో ఆశగా ఉన్న రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం మొండి చేయి చూపిందని నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు ఎదురు చూడకుండానే కేసిఆర్ ప్రభుత్వ పంటలకు పెట్టుబడి సహాయం అందించేది. ఇప్పటికే రెండుసార్లు రైతు భరోసా ఎగనామం పెట్టిందని, కమిటీ పేరు మీద ఐదుగురు మినిస్టర్లు ప్రతి ఒక్క నియోజకవర్గంలో రిగి రిపోర్టు తీసుకుంటున్నామని హెల్లికాప్టర్ వేసుకొని మరి తిరిగి ఇప్పటికి ఆరు నెలలు అవుతుందని ఇంత వరకు రైతు భరోసా మీద విధి విధానాలు ఖరారు కాలేదని ఏదో ఒక సాగు పెట్టి నిజమైన రైతులకు కూడా రైతు భరోసిన ఆపేసే ప్రయత్నం చేస్తుందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో గత ప్రభుత్వం 8 లక్షల 89 వేల 700



పైచిలుకు రైతులకు రైతుబందు ఉందేది. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 3లక్షల 81వేల 890 మంది రైతులకు కుదించడం జరిగిందని, ఏదో రకమైన ఆంక్షలు పెట్టి రైతులకు రైతుబందు కుదించడం అనేది సరైన పద్దతి కాదన్నారు. ఇప్పుడున్న వరంగల్ జిల్లాలో రెండు లక్షల 40వేల టన్నుల ధాన్యం దిగుబడి అయితే కేవలం ఇప్పటి వరకు 90 వేల టన్నుల ధాన్యాన్ని మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. మిగిలిన ధాన్యాన్ని ఎందుకు కొనుగోలు చేయలేదు అనే విషయాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ జేసీ సమాధానం చెప్పాలన్నారు. ధాన్యానికి 500 రూ. బోనస్ ఇస్తామని చెప్పి పిపిసి సెంటర్ వైపుకు రైతులు ఎందుకు రావడం లేదు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమాధానం చెప్పాలన్నారు. ప్రాంతీయ సహకార సంఘాలను నిర్వీర్యం కోసం వరంగల్ జిల్లాలో కుట్ర జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా నేనె తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తున్నా రైతు భరోసా అనేది ప్రతి రైతుకు అందివ్వాలి, పంట పండిస్తున్న ప్రతి ఎకరానికి ఇవ్వాలి. ఇలా లేనిపోని సాకులు పెట్టి ఒక్క పంటకి రైతు భరోసా వేసి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తే మాత్రం చెప్పులు, రాళ్ళు, వాళ్లపై పడతాయి. ఈ నెలతోనే ఎకరానికి 15వేల చొప్పున రెండు పంటలకు కలిపి ప్రతి ఎకరాకు 30వేల చొప్పున రైతు భరోసా బాకి ఉన్నాన్నారు. వెంటనే రైతు భరోసాను అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపిపి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మాజీ ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, క్లస్టర్ బాధ్యులు, మండల పార్టీ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## వినియోగదారుల హక్కులపై అవగాహన సదస్సు

*నర్సంపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త*



పట్టణంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, వల్లబ్‌నగర్‌లో గిరిజన బాలికల వసతి గృహంలో జాతీయ వినియోగదారుల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా బాలబాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వినియోగదారుల మండలి(కాట్కో) రాష్ట్ర ఉపాధ్యక్షులు వినియోగదారుల ఉద్యమ నాయకులు రిటైర్డ్ ప్రొఫెసర్ డా.ఠాకూర్ రతన్‌సింగ్ బాలబాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ సమాజంలో వినియోగదారుల హక్కుల రక్షణ కొరకు వినియోగదారుల సంఘాలు కృషి చేస్తాయని తెలియజేశారు. మనము పొందిన వస్తువులలో కల్తీ గానీ, నకిలీ గాని, అసౌకర్యం గాని జరిగినప్పుడు మనకు రక్షణగా వినియోగదారుల రక్షణ చట్టం భరోసాను ఇస్తుందని తెలిపారు. అనంతరం వినియోగదారుల హక్కుల రక్షణ చట్టాలకు సంబంధించిన కరపత్రాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో స్వయం కృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, పాఠశాల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర్, ఉపాధ్యాయులు శ్రీధర్‌రావు, శివరామ క్రిష్ణ, గర్ల్స్ హాస్టల్ వార్డెన్ రాధిక, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా పీవీ వర్థంతి వేడుకలు

*నర్సంపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త*



దివంగత నేత, స్థిత ప్రజ్ఞుడు, బహుభాషాకోవిధుడు, నూతన ఆర్థిక విధానాల రూపశిల్పి పూర్వ ప్రధాని స్వర్గీయ పీ.వీ.నరిసంహారావు 20వ వర్ధంతి సందర్భంగా దేశానికి వారు చేసిన స్మరిస్తూ పూలమాలవేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన నర్సంపేట నియోజకవర్గం లక్నెపల్లి గ్రామంలో పుట్టిన బిడ్డగా భారత దేశాన్ని పరిపాలించడంతో పాటు మన ప్రాంతాన్ని దేశ స్థాయిలో పరిచయం చేసిన పీవీ కీర్తి ఎప్పటికి చిరస్మరణీయమన్నారు. మన నర్సంపేట నియోజకవర్గం కల్నెపల్లి గ్రామంలో పుట్టిన బిడ్డగా భారత దేశాన్ని పరిపాలించడంతో పాటు మన ప్రాంతాన్ని దేశ స్థాయిలో పరిచయం చేసిన పీవీకి కీర్తి ఎప్పటికి చిరస్మరణీయమన్నారు. భారతదేశ మాజీ ప్రధాని, మన తెలంగాణ ప్రజలు గర్వించదగ్గ మహనీయుడు, బాషాబాషా కోవిధుడు అన్నారు. తనదైన ఆర్థిక సంస్కరణలతో జాతి ఉన్నతికి బాటలు వేసిన తీరు, రాజకీయాల్లో ఎంతో ఎదిగినా ఒదిగి ఉండే ఆయన తత్వం పాత్రికేయం, సాహిత్య పరిజ్ఞానం ఇలా భిన్న రంగాలపై తనదైన ముద్రవేసిన పీవీ.నరసింహారావు జీవితం వారు చూపిన తెగువ నేటి తెలంగాణ యువతకు స్ఫూర్తిదాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపిపి మాజీ జడ్పిటిసి మాజీ సర్పంచ్ గ్రామ పార్టీ అధ్యక్షులు క్లస్టర్ బాధ్యులు, మండల నాయకులు, పీవీ ట్రస్ట్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ నిధులను విడుదల చేయాలని వినతి

*నల్లబెల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త*



మన ఊరు మనబడి అమ్మ ఆదర్శ పాఠశాల పెండింగ్ నిధులు విడుదల చేయాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గ్రీవెన్స్ సెల్ జడ్పి సీఈవో రామ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బొట్ల నరేష్, శనిరగపు రాజేందప్రసాద్‌లు మాట్లాడుతూ మన ఊరు మన బడి అభివృద్ధిలో మండలంలోని నల్లబెల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాల లెంకాలపల్లి ప్రభుత్వ పాఠశాల, ముచ్చింపుల తండా పాఠశాల బిల్డింగ్ నిర్మాణ పనులు పూర్తి స్థాయిలో కావడం వలన విద్యార్థులకు బిల్డింగ్ అవసరం ఉందని కావున అధికారులు స్పందించి పెండింగ్‌లో ఉన్న మన ఊరు మనబడి పాఠశాల నిధులు, అమ్మ ఆదర్శ పాఠశాల నిధులు వెంటనే విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ప్రశాంత్, వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి బిజెపిలోకి చేరికలు

*నల్లబెల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త*



కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోది నాయకత్వంలో పేద, మధ్యతరతగి ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నర్సంపేట నియోజకవర్గంలో యువత పెద్ద ఎత్తున బిజెపి పార్టీలో చేతున్నారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి అన్నారు. నల్లబెల్లి మండలం రంగాపురం గ్రామంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రంగాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు 20మంది బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజలకు సమర్థపాలన అందిస్తున్న బిజెపిలో చేరాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అమలు కానీ హామలతో అధికారం చేపట్టి సంవత్సరం దాటుతున్న ఏ ఒక్క హామీ అమలు చేయకుండా పబ్బం గడుపుతూ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. రాష్ట్రంలో ఉన్న పథకాల్లో నరేంద్రమోడి ప్రవేశపెడుతున్న పథకాలే ప్రజలకు ఎక్కువ చేరువయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల కార్యదర్శులు బచ్చు వెంకటేశ్వర్‌రావు, తడుక వినయ్‌గౌడ్, సీనియర్ నాయకులు వల్లే పార్వతాలు, బొట్ల ప్రతాప్, శక్తి కేంద్ర ఇంచార్జి గుర్రపు నరేష్, రంగాపురం బూత్ అధ్యక్షులు బల్ల రాజు, ఓబీసీ మోర్చ మండల ప్రధాన కార్యదర్శి ఊటుకూరి చిరంజీవి, యువ మోర్చ మండల అధ్యక్షులు గుగులోతు తిరుపతి ఉపాధ్యక్షులు దొకొండ సునీల్, ఎస్టీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రాందాన్, మండల నాయకులు రాజేందర్, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

### -టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా కాంగ్రెస్‌లో చేరిక

*నర్సంపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేటకు చెందిన 13వ వార్డు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆ పార్టీ క్రియాశీలక సభ్యత్వానికి రాజీనామా చేసి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారిని పార్టీలోకి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బొమ్మరబోయిన ప్రేమ్‌కృష్ణ, మాట్ల సతీష్, బూస రాజు, అనుముల అభినవ్, దేవరకొండ బిక్షపతి, అంకం లీల, ఉన్నంగి సౌమ్య, మార్త నీరజ, పీ.కవిత, జీ.విజయ, మట్లూరి రజిత,ముదురుకోళ్ల రజిత తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట మున్సిపాలిటి ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, నర్సంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు బానోతు లక్ష్మణ్‌నాయక్, కౌన్సిలర్లు ఎలకంటి విజయ్‌కుమార్, ములుకల వినోద సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ యూటిఎఫ్ ఆరవ విద్య, వైజ్ఞానిక మహాసభలు విజయవంతం కావాలి

*నర్సంపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త*

టిఎస్ యూటిఎఫ్ ఆరవ విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని ఎంఈవో కే.సారయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టిఎస్‌యూటిఎఫ్ రాష్ట్ర ఆరవ విద్యా, వైజ్ఞానిక వమాసభల గోడ పత్రికలను ఎంఈవో కొర్ర సాయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వైజ్ఞానిక మహాసభలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. తదనంతరం జిల్లా కార్యదర్శి కందగట్ల రమేష్ మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ మహాసభలను విజయవంతం చేయాలని విద్యా, వైజ్ఞానిక మహాసభలు నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ నెల 28, 29, 30వ తేదిలలో మూడు రోజుల పాటు నిర్వహించడం జరుగుతందన్నారు. ఈ మహాసభల్లో ప్రభుత్వ విద్యారంగంపై చర్చలు జరుగుతాయని భవిష్యత్తు కాలంలో ప్రభుత్వ విద్యారంగం, ఉపాధ్యాయుల అభ్యున్నతికి మేధావుల ఆధ్వర్యంలో మేదావుల ఆధ్వర్యంలో లోతైన చర్చలు జరిగిన తగిన సూచనలు సమాజానికి ప్రభుత్వానికి అందించడం జరుగుతుందన్నారు. గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో నర్సంపేటి టిఎస్ యూటిఎఫ్ అధ్యక్షులు ఎండి.రాయబోస్, ప్రధాన కార్యదర్శి హర్షియా, కోశాధికారి అర్జున్, సాగర్, కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# దేశ ప్రజలకు అమిత్‌షా క్షమాపణ చెప్పాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

*భూపాలపల్లి, డిసెంబర్23, ప్రభాతవార్త*



దేశ ప్రజలకు అమిత్‌షా క్షమాపణ చెప్పి అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు డిమాండ్ చేశారు. సోమవారం భూపాలపల్లిలోని కాంగ్రేస్ పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీలో జిల్లా కాంగ్రేస్ అధ్యక్షులు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్‌రెడ్డి, ఇతర కాంగ్రేస్ నాయకులతో కలసి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు పాల్గోన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ కేంద్ర మంత్రి అమిత్‌షా పార్లమెంట్‌లో చేసిన వ్యాఖ్యలు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దు పరచి మన సంస్కృతిని బీజేపీ విశ్వసిస్తుంది కాబట్టే అనుక్షణం రాజ్యాంగంపై దాడి చేస్తోందని, రాజ్యాంగ నిర్మాతను ప్రతిసారి హేళన చేస్తుందని ఎంఎల్ఎ మండిపడ్డారు. అమిత్‌షా వెంటనే వారి అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్, పీసీసీ మెంబర్ చల్లూరి మధు, నాయకులు శ్రీనివాస్, పిప్పాల రాజేందర్, బుర్ర కోంరయ్య, రాంనేని రవీందర్, జోగుల సమ్మయ్య తదితరులు పాల్గోన్నారు.

## జయశంకర్ వార్త

## ఎమ్మార్పీఎస్ కళాకారుల జిల్లా కమిటీ ఎన్నిక

*చిట్యాల, డిసెంబర్ 23 ప్రభాతవార్త:*



ఎమ్మార్పీఎస్ కళాకారుల జిల్లా నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నట్లు సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ తెలిపారు. అధ్యక్షుడిగా ఓ నపాకల కుమార్, ప్రధాన కార్యదర్శిగా పుల్ల ప్రతాప్, ఉపాధ్యక్షుడిగా పుల్యాల నరేష్, కార్యదర్శిగా సరిగోమ్ముల సతీష్, సహాయ కార్యదర్శిగా జన్నె యుగేందర్, కోశాధికారిగా శాస్త్రాల తిరుపతి, సలహాదారులుగా దొగ్గేల దేవేందర్, మిట్టపల్లి బాలు, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా కల్లేపల్లి సతీష్, డప్పు కళాకారుల ఇన్చార్జి నిమ్మల వెంకటేష్, గౌరవ అధ్యక్షుడిగా కొండ్ర కుమార్, కార్యవర్గ సభ్యులుగా దివాకర్, నరేష్, శ్రీనివాస్, ప్రియాంక, నిర్మల ,శోభ తదితరులను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.

## అబాకస్,వేద గణిత పోటీలలో ప్రోబెల్ విద్యార్థులు ప్రతిభ

*గణపురం డిసెంబర్ 23 ప్రభాతవార్త*



పరకాలలో జరిగిన జోనల్ స్థాయి అబాకస్ వేద గణిత పోటీలలో మండల కేంద్రంలోని ప్రోబెల్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ప్రతిభ సాధించారు. వేద గణిత పోటీల్లో స్టార్ జూనియర్స్ లో ఎం అద్వైత్ ద్వితీయ బహుమతి, జూనియర్ లెవెల్ లో ఎస్.కె సమీనా తృతీయ, సీనియర్ లెవెల్ లో జి రాజేష్ తృతీయ బహుమతి సాధించారు. విజేతలకు నిర్వాహకులు ప్రమోద్ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ ఎల్ కృష్ణ, కరస్పాండెంట్ పి శివశంకర్, డైరెక్టర్స్ యల్ యాదగిరి,సుంకరి జగన్, ఉపాధ్యాయులు ఎం సుష్మ, ఎం స్వేచ్చారెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు .

## చెల్పూర్ వర్తక సంఘం అధ్యక్షులుగా పుట్టపాక కిరణ్

*గణపురం డిసెంబర్ 22 ప్రభాతవార్త*



గణపురం మండలంలోని చెల్పూర్ శ్రీ శ్రీనివాస వర్తక సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో పుట్టపాక కిరణ్ (డిష్)29 ఓట్ల మెజారిటీతో సోమవారం గెలుపొందారు. ఉదయం 10 గంటలకు మొదలైన ఓటింగ్ మధ్యాహ్నం 2 గంటలకు ముగిసింది ప్రత్యర్థి అభ్యర్థి వీరవేని శ్రీనివాస్ కి 89 ఓట్లు పోలవ్వగ పుట్టపాక కిరణ్ కు 118 ఓట్లు రావడంతో కిరణ్ గెలుపొందినట్టు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన వర్తక సంఘం అధ్యక్షుడు కిరణ్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు.

## ఆరోగ్యంపై సంకల్ప్ పాఠశాల విద్యార్థుల అవగాహన ర్యాలీ..

**భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో సోమవారం సంకల్ప్ పాఠశాల యాజమాన్యం విద్యార్థులచే వినూత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు రోజురోజుకు పెరుగుతున్నటువంటి అనారోగ్య సమస్యలను ఎలా అధిగమించాలి ఆరోగ్యం పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే ఇతరత్రా అంశాలపై విద్యార్థులతో ప్రజలకు అవగాహన కల్పించారు. బాడీ మెజర్మెంట్ ఇండెక్స్ ద్వారా తీసుకోవలసిన జాగ్రత్తలపై చిన్నారులు వివరించడం ఎంతగానో ఆకట్టుకుంది ప్రిన్సిపల్ భవిత అధ్యాపకురాలు సునంద, హరిత తో పాటు పలువురు పాల్గొన్నారు.

## అబాకస్ జోనల్ లెవెల్‌లో ఎంజీఎం విద్యార్థుల ప్రతిభ

*గణపురం డిసెంబర్ 23 ప్రభాతవార్త*




డిసెంబర్ 22 న జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని విశ్వం ఎడ్యుటెక్ సంస్థ అంకగణిత సమస్యలను క్యాలిక్యులేటర్, కంప్యూటర్ లాంటి పరికరాలు లేకుండా అవలీలగా సాధించడానికి అబాకస్ అనే పూసల చట్రం ద్వారా విద్యార్థులకు నిత్యజీవితంలో ఎదుర్కొనే సమస్యలకు పరిష్కారం చూపించడానికి ప్రతి ఏటా మండల, జోనల్, రాష్ట్రస్థాయిలో అబాకస్ పోటీలు నిర్వహిస్తారు. అందులో భాగంగా ఆదివారం పరకాల పట్టణం లో జోనల్ లెవెల్ కాంపిటీషన్లో ఎంజీఎం హైస్కూల్ విద్యార్థులు పి. కృతిక శ్రీ ,యం. సాన్వి నాలుగవ,ఐదవ తరగతి విద్యార్థులు పాల్గొని ద్వితీయ బహుమతి సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్,ప్రిన్సిపల్ మధుకర్, రేవతి తో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## టాటా ఏసీ వాహనం డి ఒకరికి తీవ్ర గాయాలు

*చిట్యాల, డిసెంబర్ 23 ప్రభాతవార్త:*



మండల కేంద్ర శివారు వెంకట్రావుపల్లి సి గ్రామం వద్ద సోమవారం సాయంత్రం టాటా ఏసీ వాహనం ఢీ కొనగా గ్రామానికి చెందిన పుల్ల సదానందం (ఎడ్ల) అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. రేగొండ మండలం నిజాంపల్లి గ్రామానికి చెందిన ఓ డ్రైవర్ కూలీలను టేకుమట్ల మండలానికి తీసుకెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో వెంకట్రావుపల్లి (సి) , మోడల్ స్కూల్ మధ్యలో అటుగా వెళుతున్న సదానందం ఢీ పుట్టినట్లు తెలిపారు. తీవ్ర గాయాలైన సదానందమును మండల కేంద్రంలోని సివిల్ ఆసుపత్రికి తరలించగా ప్రధమ చికిత్స అనంతరం ఎంజీఎం కు తరలించినట్లు గ్రామస్తులు చెప్పారు. సదానందం కు కాలు విరిగిందని, తలకు తీవ్ర గాయాలు అయినట్లు తెలిపారు. కాగా సదనబంధం పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు.

## బాధితులకు న్యాయం చేయాలి..


**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

వివిధ సమస్యలతో పోలీసులను ఆశ్రయించే బాధితులకు న్యాయం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా ఎస్పీ జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన 16మంది బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలు ఓపిగ్గా విని సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూతగాతాలు, ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించాలని ఎస్పీ పేర్కొన్నారు.

## ఇద్దరు బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

*చిట్యాల, డిసెంబర్ 23 ప్రభాతవార్త :*



మండలం లోని రెండు గ్రామాలకు చెందిన ఇద్దరు బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ సోమవారం అందజేశారు . మండల కేంద్రానికి చెందిన అల్లం సునీత, మరో బాధితుడు మాదాసు దేవేందర్ లు ఇటీవల అనారోగ్యం బారిన పడటంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు . వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక చొరవ తీసుకొని వారికి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఇద్దరికీ చెక్కులు పంపిణీ చేసినట్లు మధు వంశీ తెలిపారు. కార్యక్రమంలో, జిల్లా కార్యదర్శి చిలుకల రాజ కొమురయ్య, నాయకులు గంగాధరి రవీందర్, గుర్రపు తిరుపతి, ఉయ్యాల రమేష్, గుర్రం నరసయ్య, తదితరులు ఉన్నారు.

## క్రీడల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుంది

**ఎమ్మెల్యే గండ్ర**

*గణపురం డిసెంబర్ 23 ప్రభాతవార్త*




క్రీడల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు అన్నారు. సోమవారం గణపురం మండలం సీతారాంపూర్ గ్రామానికి చెందిన వన్ వర్డ్ వన్ యూనియన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వరంగల్ ఉమ్మడి జిల్లా స్థాయి సీతరాంపూర్ షటిల్ ప్రీమియర్ లీగ్ సీజన్ 2 టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం లో ఎమ్మెల్యే గండ్ర పాల్గొన్నారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విన్నర్ టీం కు రూ.10 వేలు, రన్నర్ టీం కు రూ.5 వేల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతాయని అన్నారు. క్రీడల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యతమిస్తుందని ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్స హిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే ఆటల పట్ల ఆసక్తిని పెంపొందించుకుని, నైపుణ్యంతో క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల ద్వారా శారీరక దారుఢ్యంతో పాటు, మానసిక ఉల్లాసం వృద్ధి చెందుతుందన్నారు. అదేవిధంగా గెలుపోటములను సమానంగా స్వీకరించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమారస్వామి యాదవ్ ,మాజీ ఎంపీపీ రామేశ్వరరావు ,సొసైటీ డైరెక్టర్ రామంచ చంద్రయ్య, మారినేని ఉపేందర్ రావు ,సుంకరి సుధాకర్ రెడ్డి, మామిడి సారయ్య క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా పివి నర్సింహరావు వర్ధంతి

*మహబూబాబాద్ అగ్రికల్చర్,డిసెంబర్23,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ క్యాంపు కార్యాలయంలో టిపిసిసి ఎస్టి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ ఆధ్వర్యంలో సోమవారం భారతదేశ మాజీ ప్రధాని పి.వి నర్సింహరావు 20వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వెంకట్‌నాయక్ మాట్లాడుతూ పివి నరినంసహరావు బహుభాష కోవిదులు, రచయిత, జర్నలిస్టుగా జీవితాన్ని ప్రారంభించి దేశ ప్రధానిగా ఎదిగి ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టారని కొనియాడారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ హాయంలో క్యాబినెట్ మంత్రిగా కొనసాగారని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా కొనసాగారని గుర్తుచేశారు. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వర్తించారన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఎదిగిన మహా నాయకుడు పివి నర్సింహరావు అని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఓబిసి అధ్యక్షులు లింగాల వీరభద్రంగౌడ్, జిల్లా ఓబిసి అధ్యక్షులు చెన్నా సీతారాములు, మేకల శివయాదవ్, గఫూర్, దుర్గేష్, సంపంగి రామచంద్రు, కొత్త యుగందర్, కరుణాకర్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షకు సంఘీభావం తెలిపిన విశ్రాంత ఉద్యోగులు

*మహబూబాబాద్ టౌన్,డిసెంబర్23,ప్రభాతవార్త:*



గత 18రోజులుగా తమను రెగ్యులర్ చేయాలంటూ ఉద్యోగుల జెఎసి జిల్లా అధ్యక్షుడు మహంకాళి వీరన్న ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మె శిభిరాన్ని సోమవారం విశ్రాంత ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు మైస నాగయ్య సందర్శించి వారికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట మేరకు సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలన్నారు. వారికి తగిన న్యాయం చేయకపోతే భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాలకు మావంతు మద్దతు ఉంటుందని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు వెంకటయ్య, నాగేందర్, సోమయ్య, సమగ్ర శిక్షా ఉద్యోగులు భాస్కర్‌రావు, నవీన్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ గంజాయి తరలింపు వ్యక్తి అరెస్ట్

*మహబూబాబాద్,డిసెంబర్23,ప్రభాతవార్త:*

అక్రమంగా గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు డోర్నకల్ ఎస్.హెచ్.ఒ బి.రాజేష్ సోమవారం తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ఎస్సై జి.ఉమ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఒక వ్యక్తి బ్యాగ్‌తో అనుమానాస్పదంగా తిరుగుతుండగా అతన్ని పట్టుకొని విచారించగా గంజాయి పాకెట్‌లు లభ్యమైయ్యాయి. వెంటనే వాటిని స్వాదీనం చేసుకొని అతన్ని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. నిందితుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం దుప్పులవాడ గ్రామానికి చెందిన కిముడు గోపిగా గుర్తించడం జరిగిందన్నారు. అతని వద్ద నుండి సుమారు 1లక్షా 75వేల విలువ చేసే 7కేజిల గంజాయి, రెండు ఫోన్‌లను స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. కాగా విశాఖపట్నం జికె వీది మండలం దారకొండ గ్రామానికి చెందిన ప్రవీణ్‌కుమార్ పరారీలో ఉన్నట్లు తెలిపారు.



## లాడ్జిలను తనికీ చేసిన పోలీసులు

*కురవి,డిసెంబర్23,ప్రభాతవార్త:*



కురవి మండలకేంద్రంలోని పలు ప్రైవేట్ లాడ్జిలను ఎస్సై గండ్రాతి సతీష్ సోమవారం ఆకస్మికంగా తనిఖి చేశారు. ఈ సందర్భంగా రిజిస్టర్లను పరిశీలించారు. అద్దెకు వచ్చే వారి వివరాలు నమోదు చేసుకోవాలని, ఆధార్‌కార్డు జీరాక్స్ తీసుకోవాలన్నారు. నిర్వహకులు నిబందనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. మైనర్లకు లాడ్జిల్లో గదులు అద్దెకు ఇవ్వొద్దని ఎవరైనా ఇస్తే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. వారి వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## అంబేద్కర్‌ను అవమానించిన అమిత్‌షా రాజీనామ చేయాలి

*బయ్యారం,డిసెంబర్23,ప్రభాతవార్త:*



పార్లమెంట్‌లో అంబేద్కర్‌ను అవమానించే విధంగా వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తక్షణమే రాజీనామ చేయాలని మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, కాంగ్రెస్ నాయకులు చెరుకుపల్లి నర్సయ్య, నాగమణి, దాసరి శ్రీధర్, బాల్యం రవిలు డిమాండ్ చేశారు. సోమవారం మండలకేంద్రంలో రామగుండాల, కోటగడ్డ ప్రధాన రహదారిలో ఉన్న అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం మండల కార్యదర్శి, కాంగ్రెస్ ఐఎన్‌టియుసి మండల కార్యదర్శి బరిగెల ఉపేందర్‌లు మాట్లాడుతూ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసినందున అతన్ని వెంటనే పార్లమెంట్ నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి వెంకన్న, నాగయ్య, మైబు, నాగరాజు, ఉదయ్, సారయ్య, సుమన్, మన్మదరావు, నవజ్యోత్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు పొదుపును అలవర్చుకోవాలి

*మరిపెడ,డిసెంబర్23,ప్రభాతవార్త:*



మహిళలు పొదుపు గుణాన్ని అలవర్చుకోవాలని, మహిళా సంఘాలతోనే ఆర్థిక వెసులుబాటు కలిగి అభివృద్ధి చెందుతారని మరిపెడ ప్రగతి సేవా సమితి కోఆర్డినేటర్ ఐనాల పరుశురాములు అన్నారు. సోమవారం మరిపెడ మున్సిపాలిటిలోని లోక్యతండా, మండలంలోని పురుషోత్తమాయగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ మహిళలు, రైతులు, కార్మికులు వివిధ రంగాల్లో పనిచేసే వారు వయసు, కుల, లింగ బేదాలు లేకుండా ప్రతి ఒక్కరు సంఘాలు ఏర్పడి పొదుపు చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ జిన్న లచ్చయ్య, టౌన్ కోఆర్డినేటర్ బానోత్ సరిత, దాట్ల రమ, సంఘం సభ్యులు ఎల్లయ్య, దేవి, యాకమ్మ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రాజేష్‌ను సస్పెండ్ చేయాలి

*మహబూబాబాద్,డిసెంబర్23,ప్రభాతవార్త:*



మహబూ బాబాద్ మున్సిపాలిటిలో మహిళా కాంట్రాక్ట్ స్వీపర్ వర్కర్లపై అనుచితంగా ప్రవర్తిస్తున్న శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రాజేష్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని కోరుతూ సోమవారం ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్నలకు సదరు వర్కర్లు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, పట్టణ నాయకులు తోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిళా సిబ్బంది దండు హేలెంద్ర, సుజాత, మంజుల, నిర్మల, ఆవుల వీరన్నలు సర్వసభ్య సమావేశంలో వినతిపత్రం అందజేశారు. అసలు రాజేష్ శానిటరి ఇన్‌స్పెక్టర్ కాదని అతను జూనియర్ అసిస్టెంట్ అయి ఉండి ఇంచార్జ్‌గా పనిచేస్తున్నాడని మహిళల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ దూషిస్తున్నాడని తెలిపారు. గతంలో రాజేష్ ప్రవర్తనపై అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అతని అతని ఆగడాలు మితిమిరాయని తక్షణమే అతన్ని విదుల్లోంచి తొలగించాలని వారు డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుని సస్పెన్షన్

*కురవి,డిసెంబర్23,ప్రభాతవార్త:*

సీరోలు మండలంలోని సక్రాంనాయక్‌తండాకు చెందిన ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడు ధరంసోత్ శ్రీను విద్యార్థులకు అశ్లీల వీడియోలు చూపిస్తూ దురుసుగా ప్రవర్తించడంతో విద్యార్థులు తల్లిదండ్రులు సదరు ఉపాధ్యాయున్ని సోమవారం దేహశుద్ది చేశారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల ప్రాథమిక విచారణ ఆధారంగా వెంటనే సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయంపై జిల్లా సంక్షేమ శాఖ, బాలరక్షణ అధికారిచే విచారణ కమిటీ వేసి సమగ్ర విచారణకు ఆదేశించారు.

# మహబూబాబాద్ వార్త



**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## ఎస్సారెస్పి కాలువల ద్వారా చెరువులు, కుంటలు నింపాలి

*మరిపెడ,డిసెంబర్23,ప్రభాతవార్త:*



మరిపెడ మండలంలో గతంలో వచ్చిన భారీ వర్షాలకు దెబ్బతిన్న కాలువలు, చెరువులు, కుంటలను మరామత్తులు చేయించి ఎస్సారెస్పీ నీటితో నింపాలని సిపిఎం మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని నీలికుర్తి గ్రామంలో తెగిపోయిన ఎస్సారెస్పి కాలువను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఆగస్టు నెలలో కురిసిన భారీ వర్షాలకు మండలంలోని తానంచర్ల, వీరారం, విస్సంపల్లి, ఉల్లెపల్లి, ఎడ్జెర్ల గ్రామాల్లోని చెరువులు, కుంటలు ఎస్సారెస్పి కాలువల వరధ ఉదృతికి కొట్టుకపోయాయని నెలలు గడుస్తున్నా వాటికి మరామత్తు చేయించకపోవడం బాధాకరం అన్నారు. రైతులు యాసంగి పంటలు సాగుచేయడానికి నీరు లేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే మరామత్తులు చేయించి నీరు నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేనియెడల రైతులతో కలసి ఆందోళన చెపడుతామన్నారు. రైతులు భద్రు, వెంకన్న, నెహ్రు, బోడియా తదితరులు పాల్గొన్నారు.

## నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

*మరిపెడ,డిసెంబర్23,ప్రభాతవార్త:*




విద్యార్థిని విద్యార్థులు నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా మహిళా సాధికారిక కేంద్రం జనరల్ స్పెషలిస్ట్ నలమాస అరుణ అన్నారు. సోమవారం మండలంలోని గుండెపూడి గ్రామం జిల్లాపరిషత్ పాఠశాలలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావోపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు వారికి ఉన్న హక్కులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలపై రోజురోజుకు లైంగిక వేదింపులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అమ్మాయిలకు రక్షణ కరువైందని వారి సమస్యలను పరిష్కరించే విధంగా తల్లిదండ్రులు సమాజం వారిని గుర్తించే విధంగా, ఆడపిల్ల అంటే గర్వంగా చెప్పుకునే విధంగా పేరు తీసుకరావాలన్నారు. బాల్య వివాహాల గురించి, హెల్ప్‌లైన్ నంబర్‌లు 1098, 181, 100, 1930 నెంబర్లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మురళికృష్ణ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, మహిళా సాధికారత కేంద్రం స్టాఫ్ అరుణ, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపరిహారం జాబితా అందజేయాలి

*కురవి,డిసెంబర్23,ప్రభాతవార్త:*



ఇటీవల కాలంలో కురిసిన అకాల వర్షాలకు రైతులు పంట నష్టపోగా వారికి ప్రభుత్వం అందించిన నష్టపరిహార వివరాలను అందజేయాలని సొసైటి చైర్మన్ గార్లపాటి వెంకటరెడ్డిని కురవి ఆలయ చైర్మన్ కొండ్రు రవీందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సంబందిత వినతిపత్రాన్ని అందజేసి వారు మాట్లాడుతూ రైతులకు అందజేసిన పంట నష్ట వివరాలను మండల వ్యవసాయ శాఖ అధికారిని అడిగితే కనీస స్పందన లేదన్నారు. వెంటనే సదరు వివరాలను ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆలయ చైర్మన్ బండి లక్ష్మారెడ్డి, ధర్మకర్తలు బాలగాని శ్రీనివాస్, చిన్నం గణేష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నారాయణ రాజేంద్రకుమార్, ఎర్ర నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిలిపివేత

తొర్రూరు,డిసెంబర్ 23, ప్రభాతవార్త



తొర్రూరు పిఏసిఎస్ పరిధిలోని చిట్యాల,చిన్నవంగర,వెలికట్టె,అర్‌సి తండ, కర్కాల,అవుతాపురం గ్రామాల్లోని వరిధాన్యం కొనుగోలు,ఈ కేంద్రాలకు వచ్చిన వరిధాన్యంను పూర్తిస్దాయిలో కొనుగోలు చేసినందున సోమవారం నుండి నిలిపివేసినట్లు జిల్లా సహకార సొసైటీ ఆడిటర్ అనంద్‌బాబు తెలిపారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.... చిట్యాల గ్రామ కొనుగోలు కేంద్రంలో 241మంది రైతుల నుండి 29536 భస్తాలను, చిన్నవంగరలో 51మంది రైతుల నుండి 7537 భస్తాలను, వెలికట్టెలో 229మంది రైతుల నుండి 30401 భస్తాలను,అర్‌సితండాలో 65మంది రైతుల నుండి 9584భస్తాలను,అవుతాపురంలో 19మంది రైతుల నుండి 10,001 భస్తాలను,కర్కాలలో 64మంది రైతులనుండి 9424 భస్తాలను కొనుగోలు చేయడంతోపాటు,మిల్లులకు తరలింపుతో రైతులకు ఒక్క కిలోకూడ కట్ కాకుండా మద్దతు ధరతొపాటు బొనస్‌కై, ట్యాబ్ ఎంట్రీ,ట్రక్ చిట్‌ల నమోదు చేయడం జరిగిందన్నారు.కొనుగోలు విజయవంతంగా పూర్తి చేయడానికి సహాకరించిన డిసిఒ, డిసిఎస్ఒ, డిఎంలతోపాటు కేంద్రం నిర్వాహాకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన ఎస్ఐని సన్మానించిన బిఆర్ పార్టీ నాయకులు

నల్లబెల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త

నల్లబెల్లి పోలీస్ స్టేషన్‌కి నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ గోవర్ధన్‌ని మర్యాదపూర్వకంగా కలిసి నల్లబెల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డా.బానోతు సారంగపాణి, ఫ్యాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఉడుగుల ప్రవీణ్‌గౌడ్, కార్యదర్శి కొత్తకొండ కోటిలింగాచారి, మాజీ వైస్ ఎంపిపి గందె శ్రీనివాస్‌గుప్తా, క్లస్టర్ ఇంచార్జిలు ఇంగ్లీ శివాజీ, మామిండ్ల మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు రాజారాం, గూబ రాజు, మాజీ ఎంపిటిసిలు జన్ను జయరావు, బట్టు సాంబయ్య, ఊరటి నరేష్, సట్ల శ్రీనివాస్‌గౌడ్, గుమ్మడి వేణు, మోటూరి హరీష్, పాండవుల రాంబాబులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

నల్లబెల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త



మండలంలోని దస్తగిరిలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గంగరబోయిన సాంబయ్య కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. మృతుని కుమారుడు బీఆర్ఎస్ యువనాయకుడు గంగరబోయిన సాగర్‌ను ఓదార్చారు. ఈ పరామర్శలో మండల పార్టీ అధ్యక్షులు బానోతు సారంగపాణి, మాజీ అద్యక్షుడు ఊడుగుల ప్రవీణ్, మాజీ వైస్ ఎంపిపి గందె శ్రీనివాస్‌గుప్తా, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, మాజీ సర్పంచ్, పెండ్యాల శ్రీలత, సుధాకర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బాషబోయిన రాజు, నాయకులు పులి రమేష్, గుంపుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా శ్రీనివాస్

మరిపెడ,డిసెంబర్23,ప్రభాతవార్త:



మండలంలోని పురుషోత్తమాయగూడెం గ్రామానికి చెందిన లింగాల శ్రీనివాస్‌ను తొర్రూరు కోర్టులో అసిస్టెంట్ ప్లీడర్‌గా సోమవారం నియమించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం తరుపున అనేక కేసులు వాదించినందున గవర్నమెంట్ ప్లీడర్‌గా నియమించారన్నారు. పేద ప్రజలకు ఉచిత సర్వీసులు చేసి మంచి పేరు పొందినందున ఈ అవకాశం కల్పించారని తెలిపారు. ఈ సందర్భంగా సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మార్వో కార్యాలయం ముందు దళితుల నిరసన

నడకూడ,ప్రభాతవార్త:



నడికూడ మండలంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు నడికూడ గ్రామానికి చెందిన దళితులు నిరసన తెలిపారు.వారు తెలుపుతున్న వివరాల ప్రకారం మండల కేంద్రంలోని సర్వే నంబర్ 10లో దళితులకు ఇచ్చిన ప్రభుత్వ భూమిని ఎమ్మార్వో కార్యాలయం కోసం ఇవ్వడం జరిగింది.మాతో పాటు గ్రామానికి చెందిన చొక్కారావు కూడా తన భూమిని కార్యాలయానికి రాసి ఇచ్చారు కాని భూమి ఇవ్వలేదని వారు ఆరోపిస్తున్నారు.కార్యాలయానికి ఇచ్చిన భూమిని సర్వే చేసి చూపించాలని వారు అధికారులకు వినతి ఇచ్చినట్టుగా తెలిపారు.కాని అధికారులు కూడా వారికే సానుకూలంగా ఉన్నారని ఆరోపిస్తూ మాకో న్యాయం వారికో న్యాయమా అని ఎమ్మార్వో కార్యాలయం ముందు వారు నిరసన వ్యక్తం చేశారు. దీనిపై నడికూడ ఎమ్మార్వో నాగరాజుకు వివరణ కోసం ఫోన్ చేయగా అన్ని వివరాలు తెలియజేస్తామని చెప్పడం జరిగింది.

## పేదవాడి సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం

గార్ల, డిసెంబర్23 ప్రభాతవార్త:



గూడు లేని నిరుపేదలకు ఇంధిరమ్మ ఇండ్లు నిర్మించి పేదవాడి సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలో అధికారుల ఆద్వర్యంలో జరుగుతున్న ఇంధిరమ్మ సర్వేకార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొని పరిశీలించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు పేదవాడి సొందింటి కల డబుల్‌బెడ్‌రూం ఇండ్లు నిర్మించి నిజం చేస్తామని బిఆర్ఎస్ ప్రభుత్వం గొప్పలుచెప్పి వారి ఆశలను అడియాశలు చేసి గూడులేకుండా చేశారని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న ప్రతిపేదవాడికి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి హయాంలో మాదిరిగానే రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి హయాంలో కూడ అదే మాదిరిగా ఇంధిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టి పేదవాడి అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచనలో ఉందన్నారు. అర్హులైన ప్రతిపేదవాడు ఇంధిరమ్మ ఇండ్లు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హమీలను దశలవారిగా నెరవేర్చి రాష్ట్రఅభివృద్ధియే ద్యేయంగా ముందుకు పోతుందన్నారు. అందుకు అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో మేజర్‌గ్రామ పంచాయితీ కార్యదర్శి కిషన్, పార్టి మండలకార్యనిర్వహక అద్యక్షులు తాళ్ళపల్లి కృష్ణ, ఏఎంసి మాజి చైర్మన్ భూక్య నాగేశ్వరావు, ఇంధిరమ్మ కమిటీ సభ్యులు కోలకుమార్‌గౌడ్, ఉపేందర్‌రెడ్డి, గులగట్టు లెనిన్, పల్లా నర్సయ్యా, ఇల్లందు మార్కెట్ కమిటి డైరక్టర్ భూక్య అశోక్, మండల కాంగ్రెస్ నాయకులు బాణోత్ హథీరాంనాయక్, దీకొండరాము, తోడేటి శ్రీనివాస్‌గౌడ్, సురేష్‌నాయక్, జాని, మల్లిబాబు, గ్రామపంచాయితీ సిబ్బంది, తదితరులున్నారు.

## అనుచిత వాక్యలు చేసిన అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

గార్ల, డిసెంబర్23 ప్రభాతవార్త:

భారత రాజ్యాంగాన్ని నిర్మించిన భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌పై వ్యంగంగా అనుచిత వాక్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను మంత్రివర్గం నుండి బర్లరఫ్ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి,లు డిమాండ్ చేశారు. సిపిఎం కేంద్రకమిటి ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం సిపిఎం మండల కమిటి ఆద్వర్యంలో అమిత్‌షాపై చర్యలు తీసుకోవాలని కండ్లకు గంతలు కట్టుకుని స్థానిక నెహ్రూసెంటర్‌లో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు 75యేండ్ల రాజ్యాంగంపై జరుగుతున్న చర్యలలో పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగ నిర్మితను అవమానపిచే విధంగా వాక్యలు చేయడం బిజెపి అనుసరిస్తున్న మనువాదానికి నిదర్శనమన్నారు నాయకులు కందునూరి ఈశ్వరలింగం, అంబటి వీరస్వామి, చింత ఎల్లయ్యా, బాగం లోకేశ్వరావు, కుంట రామకృష్ణ, షేక్ మౌలానా, శ్రీను, అలవాల రామకృష్ణ, గుండేటి వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యేలా చేయాలి

దుగ్గొండి, డిసెంబర్ 23, ప్రభాతవార్త



ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యేలా చేయాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు బీపీషుగర్, రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం, మందులు, పారితోషికం ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందే విధంగా చేయాలన్నారు. సీజనల్ వ్యాదులపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చేయాలన్నారు. డా.రాకేష్, సీహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, సూపర్‌వైజర్ సంధ్యారాణి, స్టాఫ్ నర్సు సబిత, జ్యోతి, స్వప్న, ఏఎన్ఎంలు సరస్వతి, ఆశాలు సునిత తదితరులు పాల్గొన్నారు.

## సహకార బ్యాంకు సేవలు సద్వినియోగపర్చుకోవాలి

**-బ్యాంకు జిల్లా డైరెక్టర్ చెట్టుపల్లి మురళి**

నల్లబెల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త



జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ సేవలు మండల ప్రజలు బ్యాంకు పరిధిలో ఉన్న గ్రామాల ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని ఆ బ్యాంక్ జిల్లా డైరెక్టర్, నల్లబెల్లి పిఏసిఎస్ చైర్మన్ శెట్టిపల్లి మురళీధర్‌రావు కోరారు. సోమవారం మండల కేంద్రంలోని డిసిసి బ్యాంక్ నల్లబెల్లి బ్రాంచిలో బ్యాంకులో ఉన్న సదుపాయాలకు సంబంధించిన కరపత్రాన్ని ఆయన విడుదల చేశారు. అనంతరం స్థానిక బ్రాంచి మేనేజర్ షేక్ యాకుబ్‌పాషా అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ దశాబ్ది పథకంలో భాగంగా తక్కువ వడ్డీ బంగారు ఆభరణాలపై తక్షణమే సదుపాయం, మహిళ సంఘాల బలోపేతం కోసం ప్రభుత్వం సూచించే మహిళా సంఘాలకు రుణాలు అందజేత ధనలక్ష్మి డిపాజిట్ పేరుతో రికవరింగ్ డిపాజట్లతో చిన్న మొత్త పొదుపు లాంటి అనేక సదుపాయాలు డిసిసిబి బ్యాంకులో ఉన్నాయని8.10 వడ్డీ చెల్లించే సదుపాయం బ్యాంకులో ఏర్పాటు చేయబడిందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది రైతులు, ఖాతాదారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ విగ్రహాం ఏర్పాటుకై వినతి

ఇనుగుర్తి,డిసెంబర్ 23, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని పెద్దభస్టాండ్ కూడలి మద్యలో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుచేయడం కోసం సోమవా రం గ్రీవెన్సు సెల్‌లో జిల్లా కలెక్టర్‌కు అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న,ప్రధాన కార్యదర్శి మహంకాళీ సలీం రామ్,కోశాధికారి గోపందాస్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ఎయిర్‌పోర్ట్‌కు దొడ్డి కొమురయ్య పేరు పెట్టాలి

### విగ్రహావిష్కరణ సభలో ఎమ్మెల్యేలు బీర్ల, మురళీనాయక్

*గూడూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త*



వరంగల్ విమానాశ్రయానికి ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య పేరు పెట్టాలని, ఇందుకొరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా కురుమలంతా సంఘటితంగా హైదరాబాద్‌కు తరలి వెళ్లి ప్రభుత్వానికి తమ గళం వినిపించాలని మహబూబాబాద్, ఆలేరు ఎమ్మెల్యేలు డాక్టర్ మరళీనాయక్, బీర్ల అయిలయ్యలు అన్నారు. గూడూరులో సోమవారం దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు పాల్గొని మాట్లాడారు. సమస్త సబ్బండ వర్గాల కోసం తన తుది శ్వాస వరకు పోరాడి అమరుడైన దొడ్డి కొమురయ్య ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణ మలి దశ ఉద్యమం కూడా కొనసాగిందన్నారు. దళిత, గిరిజన, వెనకబడిన వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకొని పని చేస్తున్నదని, అందులో భాగంగానే స్థానిక ఎన్నికల్లో ఆ వర్గాలకు న్యాయం చేసేందుకు కులగణన చేపట్టారని అన్నారు. కురుమలు చైతన్య వంతులు కావాలని, ప్రజా సేవలో భాగస్వాములై రాజకీయంగా ఎదగాలని, అప్పుడు ఏ ప్రభుత్వమైనా చట్ట సభల్లో అవకాశాలు కల్పిస్తాయని అన్నారు. కురుమలకు అవకాశం వస్తే రాజకీయాలకతీతంగా కులమంతా సంఘటితమై వారిని గెలిపించుకోవాలని అన్నారు. కష్టాల నుండి పోరాటాలు వస్తాయని, అణిచివేతపై ఉద్యమించిన మహాశక్తిగా దొడ్డి కొమురయ్య చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. ఆయన విగ్రహాల ఏర్పాటు ద్వారా ఆనాటి పోరాట చరిత్రను ప్రజలకు గుర్తుచేసే అవకాశం లభిస్తుందన్నారు. దొడ్డి కొమురయ్య జయంతి, వర్థంతి వేడుకలను అధికారికంగా నిర్వహించేందుకు అంగీకరించిన ప్రభుత్వం వరంగల్ విమానాశ్రయానికి కూడా ఆయన పేరు పెట్టాలనే ప్రతిపాదనకు సానుకూలంగా స్పందించాలన్నారు. గూడూరులో కురుమ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు తన సిడిపి నుండి రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే మురళీనాయక్ వెల్లడించగా ఏ గ్రామంలో దొడ్డి కొమురయ్య విగ్రహం ఏర్పాటు చేసినా తాను సహకరిస్తానని, అదే విధంగా గత ప్రభుత్వంలో గొర్రెల యూనిట్లకు డిడిలు తీసి లబ్ధి పొందని వారందరికీ నగదు బదిలీ ఇప్పించేందుకు సిఎంను ఒప్పిస్తానని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య హామీ ఇచ్చారు. సమాజంలో చదువుకు ఉన్న ప్రాముఖ్యతను వివరిస్తూ కురుమలు కూడా విద్యా పరంగా అభివృద్ధిని సాధించాలని వారు కోరారు.

అడుక్కుంటే పదవులు రావు: ప్రొఫెసర్ కంచ అయిలయ్య

బడుగు వర్గాలకు చెందిన వారు రాజకీయంగా పదువులు అడుక్కుంటే రావని చట్ట సభల్లో ఉన్న వారికి శక్తినిచ్చే పోరాటాలు చేయాలని, అంతవరకు ఏ డిమాండ్లు నెరవేరవని ప్రొఫెసర్ కంచ అయిలయ్య అన్నారు. విగ్రహావిష్కరణ సభలో మరో అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తన బాల్యంలో గూడూరుతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. దొడ్డి కొమురయ్యలాంటి వారి పోరాటాల ద్వారా సంక్రమించిన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతోనే తాను ఉన్నత చదువులు చదివి నేడు ప్రపంచ మేధావిగా నిలవగలిగానన్నారు. ఆ పలుకుబడితోనే ప్రభుత్వాన్ని ఒప్పించి రాష్ట్రంలో కొత్తగా మంజూరైన మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ యూనివర్సిటీగా నామకరణం చేయించగలిగానన్నారు. వరంగల్ విమానాశ్రయానికి దొడ్డి కొమురయ్య పేరును పెట్టించడానికి కూడా కోరగా సిఎం సానుకూలంగా స్పందించారన్నారు. దొడ్డి కొమురయ్య జీవిత చరిత్రను, గొర్రెల ప్రాముఖ్యతను పాఠ్యాంశాల్లో చేర్చాలని ఆయన డిమాండ్ చేసారు. బహుళ ప్రయోజనాలనిచ్చే గొర్రెలను పెంచడమే వృత్తిగా పెట్టుకున్న కురుమ కుల వ్యక్తిగా తన పేరుకు షెపర్డ్ కలుపుకున్నానని అన్నారు. గ్రామగ్రామాన దొడ్డి కొమురయ్య విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు కురుమలు ముందుకు రావాలని కోరారు.

హక్కుల కోసం పోరాడాలి: విమలక్క

హక్కుల కోసం పోరాడడం, ప్రశ్నించడం వచ్చిన నాడే బడుగులు బాగుపడతారని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు విమలక్క అన్నారు. కొమురయ్య విగ్రహావిష్కరణ సభలో ఆమె పాల్గొని మాట్లాడారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ఈ ప్రాంతానికి ఒక ప్రాముఖ్యతను తెచ్చిందని, దొడ్డి కొమురయ్య పోరాట వారసత్వానికి కొనసాగింపుగా తెలంగాణ మలిదశ ఉద్యమం చేసి రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. దొడ్డి కొమురయ్య ఏ భూమి కోసమైతే పోరాటం చేసారో ఆ సమస్య ఇప్పటికీ ఉందని, ఆ స్ఫూర్తితోనే ముందుకు సాగి ఆయన ఆశయాన్ని, లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు. మన భూముల కోసం మరో భూపోరాటం జరగాలని, మహిళారైతులకు చేయూతనివ్వాలని అన్నారు. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య జీవిత చరిత్రపై విమలక్క గానం చేసిన పాటల సిడిని సభలో ఆవిష్కరించారు. ఈ సమావేశంలో కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు చీర అశోక్, విగ్రహదాత చీర భిక్షపతి, కమిటీ ప్రతినిధులు మండల ఉపేందర్, కుండె కిషన్, కోరె పాపయ్య, మాజీ ప్రజాప్రతినిధులు నూనావత్ రమేష్‌నాయక్, ఆరె వీరన్న, వాంకుడోతు కొమ్మాలు, నాయకులు చిట్టె వెంకటేశ్వర్లు, గుండెబోయిన మల్లేష్, దొడ్డి కొమురయ్య మనుమడు చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## గోల్డ్ మెడలిస్ట్ భాగ్యకు గుర్తింపు తెస్తాం

*గూడూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త*



అంతర్జాతీయ సిట్టింగ్ పారా త్రోబాల్‌లో తన ప్రతిభను ప్రదర్శించి బంగారు పతకాన్ని సాధించిన గూడూరుకు చెందిన కురుమ బిడ్డ దయ్యాల భాగ్యకు ప్రభుత్వం తరపున గుర్తింపు తెచ్చే విధంగా కృషి చేస్తామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్, ప్రొఫెసర్ కంచ అయిలయ్య, అరోణదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు విమలక్కలు ముక్త కంఠంతో హామీ ఇచ్చారు. కంబోడియా దేశంలో ఇటీవల జరిగిన అంతర్జాతీయ సిట్టింగ్ పారా త్రోబాల్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం నుండి పాల్గొన్న భాగ్య స్వర్ణ పతకం సాధించిన విషయం తెలిసిందే. అయితే ఈ విషయం గురించి గూడూరులో సోమవారం జరిగిన దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ సభలో కురుమ సంఘ నాయకుడొకరు సభ ధృష్టి తేగా ఈ నలుగురు ఉద్వేగతంతో స్పందించారు. ఒక దివ్యాంగురాలై ఉండి అంతర్జాతీయ క్రీడాకారిణిగా గుర్తింపు తెచ్చుకున్న భాగ్య సాధించిన విజయం గురించి ఇప్పటి వరకు బయటకు చెప్పుకోకపోవడం, కనీసం కురుమ సంఘాలు కూడా తమ ధృష్టికి తేకపోవడం విచారకరమన్నారు. ఈ పరిస్థితి పట్ల ఒకింత ఆశ్చర్యం వ్యక్తం చేసారు. అంగ వైకల్యాన్ని, పేదరికాన్ని అధిగమించి క్రీడాకారిణిగా తన ప్రతిభను ప్రదర్శించిన ఆమె ఆత్మ స్థైర్యాన్ని అభినందించారు. అంతర్జాతీయ క్రీడాకారులుగా ఇప్పటి వరకు రాష్ట్రానికి పేరు తెచ్చిపెట్టిన క్రీడాకారులకంటే భాగ్య ఏమీ తక్కువ కాదని అన్నారు. ఈమె విషయాన్ని ఖచ్చితంగా సిఎం ధృష్టికి తీసుకువెళ్లి వారం రోజుల్లో ఆమెను ఆయన ముందు నిలబెడతామని, నిరుపేద కుటుంబానికి చెందిన భాగ్యకు ప్రభుత్వ ఉద్యోగంతో పాటు ప్రభుత్వ పారితోషికం ఇప్పించేలా ప్రయత్నిస్తామని అన్నారు.

## ఆకట్టుకున్న నృత్యాలు, కోలాటాలు

*గూడూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త*

కురుమ సంఘం ఆధ్వర్యంలో గూడూరులో ఏర్పాటు చేసిన తెలంగాణ సాయుధ పోరాట అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని సోమవారం ఘనంగా ఆవిష్కరించారు. స్థానిక జాతీయ రహదారిపై గొల్లగూడెం క్రాస్‌రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన ఈ విగ్రహాన్ని ఆలేరు, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు బీర్ల అయిలయ్య, భూక్య మురళీనాయక్, ప్రొఫెసర్ కంచ అయిలయ్య, అరుణోదయ అధ్యక్షురాలు విమలక్క చేతుల మీదుగా ఈ విగ్రహావిష్కరణ చేపట్టారు. పలువురు దాతల సహకారంతో నెల రోజులుగా పరిశ్రమించి విగ్రహాన్ని ఏర్పాటు చేయగా పండుగ వాతావరణంలో దానిని ఆవిష్కరించారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన కురుమలు పట్టణ శివారులోని పాకాలవాగు వంతెన దగ్గర నుండి విగ్రహావిష్కరణ స్థలం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా బీరన్న కళాకారులు ప్రదర్శించిన విన్యాసాలు, నృత్యాలతో పాటు మహిళల కోటాటాలు కూడా పట్టణ వాసులను ఆకట్టుకున్నాయి. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల కురుమ సంఘ నాయకులతో పాటు స్తానిక మాజీ ప్రజాప్రతినిధులు, పలు పార్టీల నాయకులు, దాతలు పాల్గొన్నారు.






## కేసముద్రంలో ఘనంగా రైతు దినోత్సవం

*కేసముద్రం, డిసెంబర్ 23, ప్రభాతవార్త*



జాతీయ రైతు దినోత్సవ వేడుకలను కేసముద్రం మండల కేంద్రంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలుచోట్ల ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి రైతులకు శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు తినిపించారు. శాలువాలతో సత్కరించారు. వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి అక్కడ రైతులతో మాట్లాడి వారి పనుల్లో పాలు పంచుకున్నారు. ఇదిలా ఉండగా రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని కొన్ని సంస్థల ఆధ్వర్యంలో రైతులను ఘనంగా సన్మానించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, డైరెక్టర్లు ఓలం రమేష్, అయుబ్‌ఖాన్, వసంతరావు, వీరన్న, కాంగ్రెస్ నాయకుడు వేముల వీరన్న, మార్కెట్ కార్యదర్శి పాల్గొన్నారు.

## గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలి

*కేసముద్రం, డిసెంబర్ 23, ప్రభాతవార్త*



గ్రామాల్లో నెలకొని ఉన్న పారిశుద్య సమస్యలతో పాటు ఇతర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి గోడిశాల వెంకన్న కోరారు. ఇంటింటికి సిపిఎం కార్యక్రమంలో భాగంగా కేసముద్రం ఎన్టీఆర్ నగర్‌లో ఆ పార్టీ బృందం పర్యటించి సమస్యలపై సర్వే జరిపింది. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ ఎన్టీఆర్ నగర్‌లో పారిశుద్య నిర్వహణ పట్ల గ్రామపంచాయతి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని, సైడ్ కాలువలను శుభ్రం చేయకపోవడంతో అవి చెత్త, మట్టి పేరుకుపోయి ఉన్నాయని ఆరోపించారు. మురికి నీరు రోడ్లపై ప్రవహిస్తున్నదన్నారు. నల్లాలబావి ప్రాంతంలో నివాసముంటున్న వారు చీకట్లో మగ్గిపోతున్నారని, వెంటనే వారికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. కాలనీలో అర్హులైన వారందరికి కొత్త రేషన్‌కార్డులు ఇవ్వాలని, ఉపాధిహామీ పనులు కల్పించాలని, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రతినిధులు అల్పుగొండ సావిత్ర, జల్లే జయరాజ్, సోమారపు ఎల్లయ్య పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

*గూడూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త*

మాదక ద్రవ్యాల వినియోగానికి విద్యార్థులు దూరంగా ఉండాలని, వాటికి బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని గూడూరు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి అన్నారు. గూడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ' మాదక ద్రవ్యాల వినియోగం–నష్టం' అనే అంశంపై నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకొని తమ జీతితాలను ఉన్నత శిఖరాలకు చేర్చుకోవాలన్నారు. మాదక ద్రవ్యాల వాడకం వల్ల ఒనగూరే నష్టాల గురంచి విద్యార్థులకు వివరించారు. ప్రిన్సిపాల్ పరశురాములు మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం అత్యంత ప్రమాదకరమని, వాటిని ఉపయోగించే వారికి విపరీత పరిణామాలు ఎదురవుతాయని అన్నారు. ఈ సమావేశంలో ఎన్ఎస్ఎస్ పిఓ సిహెచ్ బాబు, అద్యాపక, అద్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



# సర్వేకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

- వేగవంతంగా సర్వేప్రక్రియ పూర్తిచేయాలి
- జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి అనంతరం ఘనపూర్ ఆర్డీవో వెంకన్నతో కలిసి జిల్లాకలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలని, మండలాలు, గ్రామ పంచాయతీల వారీగా నివేదిక ఆధారంగా మండల, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు నిదానంగా జరిగే ప్రాంతాలను గుర్తించి, ఆయా మండలాలు, గ్రామాలను సందర్శించి, పర్యవేక్షించాలని, పంచాయతీ కార్యదర్శులు ద్వారా ఎంపిడిఓలతో సమన్వయం చేసుకుంటూ ఈసర్వే ప్రక్రియలో వేగంపెంచి త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా కలెక్టరేట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఫ్లోర్‌లవారీగా కమిటీలను ఏర్పాటు చేశామని, ఆకమిటీలచే ఆయాశాఖల్లో పరిశుభ్రత పాటించాలని సూచించారు. సమీక్షా సమావేశంలో జనగామస్పెషల్ డిప్యూటీకలెక్టర్ సుహాసిని, ఘనపూర్ (స్టేషన్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమాన్‌నాయక్, డిప్యూటీ జెడ్పీ సిఈఓ సరిత, డిఆర్‌డిఓ వసంత, డిఎఓ రామారావు నాయక్, డీఎం సీఎస్ హతీరాం, డీసీఎస్ఓ సరస్వతి, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, వివిధశాఖల జిల్లాఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్,డిసెంబర్23,(ప్రభాతవార్త):

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ మండలం అమనగల్‌కు చెందిన ఇస్లావత్ సుధీర్‌పాల్ తనకు పెన్షన్ మంజూరు చేయాలని దరఖాస్తు చేశారు. ముల్కలపల్లికి చెందిన ఆంజనేయులు తన భూమి సర్వే చేసి హద్దులు నిర్ధారించాలని దరఖాస్తు చేశారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 117 దరఖాస్తులు రాగా వాటి పరిష్కార నిమిత్తం ఆయా శాఖల అధికారులకు అందజేసినట్లు తెలిపారు. ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా ప్రభాత వార్త,



కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చి అందించిన ప్రజా వినతులు, ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి స్వీకరించారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 39 దరఖాస్తులు రాగా, భూ సమస్యలు, ఇతర సమస్యల కు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని, వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజలఅర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవో వెంకన్నతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఫిర్యాదులను స్వీకరించి పరిశీలించారు. ఈసందర్భంగా వివిధ మండలాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలతో కూడిన76 అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖ అధికారులకు కేటాయిస్తూ, ప్రజాసమస్యలపై తగిన చర్యలు తీసుకొని త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అదేవిధంగా ప్రజలనుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్నిమండలాల సంబంధిత తహసీల్దార్‌లతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి, అప్పటికప్పుడు దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా ధరణిపెండింగ్ దరఖాస్తుల్లో భాగంగా అన్నిమాడ్యూల్స్‌లను పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే మండలాల స్థాయిలో ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో వేగంపెంచాలని, పెండింగ్‌లో లేకుండా దరఖాస్తులను ఎప్పటికప్పుడు పూర్తిచేయాలని ఆదేశించారు. మండలస్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని సరైనవిధంగా నిర్వహించాలని, అందుకు తగ్గట్టుగా విస్తృతప్రచారం చేపట్టాలని, అదేవిధంగా కులము, ఆదాయం, ఈబీసీ, మ్యారేజ్, తదితర ధ్రువపత్రాల జారీని వేగవంతం చేయాలని, ఈనెలాఖరులో పౌర హక్కుల దినోత్సవం నిర్వహణకు ప్రణాళికాబద్ధంగా తగిన చర్యలు తీసుకోవాలని, దానికి సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజావాణిలో జనగామ స్పెషల్ డిప్యూటీకలెక్టర్ సుహాసిని, ఘనపూర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమాన్‌నాయక్, డిప్యూటీ జెడ్పీ సిఈఓ సరిత, డిఆర్‌డిఓ వసంత, డిఎఓ రామారావునాయక్, డీఎం సీఎస్ హతీరాం, డీసీఎస్ఓ సరస్వతి, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, వివిధ శాఖల జిల్లాఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి పట్టింపు లేదు

- సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు ఎమ్మెల్యే సంఘీభావం
- కలెక్టరేట్ ముందు రోడ్డు ఊడ్చి నిరసన

జనగామ టౌన్, డిసెంబరు23 (ప్రభాతవార్త) :





సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కొరకు గత 14రోజులుగా నిరవధిక చేస్తున్నా ఈ ప్రభుత్వానికి పట్టింపులేకుండా ఉందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం జనగామ జిల్లా కలెక్టరేట్ పక్కన విద్యాశాఖ సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులు విధులు బహిష్కరించి నిరాహారదీక్షలో కూర్చుని చేస్తున్న నిరవధిక సమ్మెకు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సోమవారం సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా నిరసన చేస్తున్న ఉద్యోగులు రోడ్డు ఊడ్చి నిరసన వ్యక్తంచేశారు. అనంతరం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రోజుల తరబడి సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులు రెగ్యులరైజేషన్‌కోసం సమ్మెచేస్తున్నా అసలు ప్రభుత్వానికి పట్టింపే లేదని, అసలు విద్యాశాఖకు మంత్రి లేదని ఈవిషయాన్ని అసెంబ్లీలో కూడా చర్చించినట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో పదేళ్ల విద్యాశాఖలో పనిచేస్తున్న ఉద్యోగాలకు సంబంధించి ఏ సమస్యలున్నా నా వద్దకు వచ్చేవారని, ఆనాడు విద్యాశాఖమంత్రి ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేశామని, కానీ ప్రస్తుతం సీఎంకు, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీతక్క ఆనాడు క్రమబద్దీకరణ చేయిస్తామని హామీ ఇచ్చి ఇప్పటికీ ఏడాదికిపైగా గడిచినా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి కాదు అసలు వినడానికి కూడా వారు సమయం ఇవ్వడంలేదన్నారు. రోజుల తరబడి చేస్తున్నా ధర్నాను కూడా పట్టించుకోని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరుపున కౌన్సిల్‌లోకూడా మాట్లాడటం జరిగిందని, పద్దేనిమిదేళ్లుగా విద్యాశాఖలో ఇరవై వేల మంది వెలుగులు నింపుతున్న అందరికి పార్టీ తరుపున న్యాయమైన పోరాటానికి మద్దతు ఉంటానని తెలిపారు. ప్రభుత్వ మొండి వైఖరి వీడి కచ్చితంగా రెగ్యులరైజ్ చేయాలని, వారి న్యాయమైన కోరికలు తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, తాళ్ల సురేష్‌రెడ్డి, ముస్త్యాల దయాకర్, తాడూరి రమేష్, బైరగోని దయాకర్‌గౌడ్, గోలి రవీందర్‌రెడ్డి, దిలీప్‌కుమార్ తోపాటు జిల్లా సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేసే కాంట్రాక్టు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రామయ్య పల్లె గ్రామానికి పంచాయతీ భవనం నిర్మించాలి

జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు డాక్టర్ భూక్య అమర్ సింగ్

ములుగు, డిసెంబర్ 23, (ప్రభాతవార్త) :

ములుగు మండలం కాసిందేవి పేట గ్రామపంచాయతీ పరిధిలోని రామయ్య పల్లె గ్రామంను నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని రామయ్య పల్లె గ్రామములో 750 మంది జనాభా.470 మంది ఓటరులు ఉన్నారు.కావున రామయ్య పల్లె గ్రామ వాసులు ప్రజావాణిలో ములుగు జిల్లా కలెక్టర్ గారికి మరియు జిల్లా పంచాయతీ అధికారి గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. రామయ్యపల్లి గ్రామ వాసులు భూక్యా అమర్ సింగ్. బదవత్ రవికుమార్.గుగులోత్ సమయ్య. రామయ్య పల్లె గ్రామ వాసులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న మోడీ అమిత్ షా

*డిసెంబర్ 23, ప్రభాతవార్త బాలసముద్రం*

:హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేడు ఏం.పి., ఏం.ఎల్.ఏ మరియు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పత్రికా విలేఖరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా వరంగల్ ఏం.పి. కడియం కావ్య మాట్లాడుతూ..ఈ నెల 16 వ తేదిన పెద్దల సభ అయిన రాజ్య సభలో సాక్షియాత్తు కేంద్రహోం మంత్రి అమిత్ షా గారు అంబేద్కర్ వ్యాపై అనుచిత వాఖ్యలు చేసారు. అమిత్ షా మాట్లాడిన మాటలకు ప్రధాన మంత్రి కూడా స్పందించిన దాఖలాలు లేవు భారత దేశంలో పాలన న్యాయం ప్రతి వ్యవస్థ కూడా నడిచేది రాజ్యాంగం ద్వారానే అని అన్నారు. అలాంటి రాజ్యాంగాన్ని రచించిన రాజ్యాంగ నిర్మాతను అవమానించడం చాల బాధాకరం. అంబేద్కర్ స్ఫూర్తి తోనే హక్కులు పొందుతామని అయన పేరు చెప్పుకోవడం కోట్లాదిమంది దళితులు అణగారిన వర్గాల ఆత్మ గౌరవానికి ప్రతిక అని అన్నారు. రాజ్యంగా హక్కులను కాలరాస్తున్న మోడీ అమిత షా . బిజెపి ప్రభుత్వం చేస్తున్నది ఏంటంటే మత విద్వేషాలను రెచ్చగొట్టి ప్రాంతాల వారిగా ప్రజలను విడదీయడం వారి పై ఆధిపత్యం చలాయించడం. అబ్ కి బార్ చార్ సౌ పార్ అంటున్నారు నలుగు నాలుగు వందలు అన్నారు మూడు వందలు కూడా దాటలేక పోయారు. దిల్లీలో మా నేత రాహుల్ గాంధీ మరియు మల్లిఖార్జున్ ఖర్గే తో కలిసి నిరసన కార్యక్రమాలు చేపట్టినం అయిన కూడా క్షమాపణ చెప్పలేదు మీరు మా కాంగ్రెస్ పార్టీకి క్షమన చెప్పకండి యావత్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని అన్నారు. అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకోవాలని, అమిత్ షా తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని ఎమ్మెల్యేలు డిమాండ్ చేస్తున్నారు. .అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా క్షమాపణ చెప్పాలి బాబా సాహెబ్ అంబేద్కర్ ను అవమానిస్తే సహించబోదని అన్నారు. అహంకారంతో అమితా షా మాట్లడిన ప్రజాస్వామ్యం లో ఉన్న మనమందరం ఖండించాల్సిన అవసరం ఉంది. అంబేద్కర్ ఐడియాలజికి రాజయన్గానికి బిజేపి వ్యతిరేకం, బాబాబ్ సాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత దేద్శానికి మార్గం చూపిన మహనీయుడు అయన గాని అయన రూపొందించిన రాజ్యాంగానికి గాని అవమానం జరిగితే దేశం సహించబోదని అన్నారు

## సర్వశిక్షా అభియాన్ ఉద్యోగుల దీక్షా శిబిరాన్ని సందర్శించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

*డిసెంబర్ 23, ప్రభాతవార్త బాలసముద్రం*



:హనుమకొండ లో ఈరోజు సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల దీక్షా శిబిరాన్ని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సందర్శించారు. ఈ సందర్బంగా హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ వాళ్ల అసెంబ్లీని కూడా అబద్ధాల వేదికగా మార్చిండ్లు, గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు వ్యవసాయ పనిముట్లు ఇవ్వలేదని డిప్యూటీ సీఎం అంటడు, స్ప్రింక్లర్లు ఇవ్వలేదంటడు, రుణమాఫీ చేయలేదంటడు. మేం రైతులకు ఇవన్నీ ఇవ్వకపోతే రాజీనామా చేస్తా.. మీరు సిద్ధమా భట్టి గారూ అని ప్రశ్నిస్తే సమాధానం లేదు. బీఆర్ఎస్ 7 లక్షల కోట్ల అప్పు చేసిందని అసెంబ్లీలో అబద్ధాలు చెప్పిన్రు. అసెంబ్లీలో నేను లెక్కలతో సహా అప్పుజెప్పిన. బీఆర్ఎస్ చేసింది కేవలం 4 లక్షల 17 వేల కోట్లే అని, మీరు 7 లక్షల కోట్ల అప్పు అని అబద్ధాలు చెప్తే లీగల్ గా చర్యలు తీసుకుంటమని చెప్పిన. సర్వశిక్ష అభియాన్ 1523 ఉద్యోగాలు మేమే ఇచ్చినం, మీ సమస్యల పరిష్కారానికి అండగా ఉంటాం అని అన్నారు. చాయ్ తాగినంత సేపట్లో మీ సమస్యలు పరిష్కరిస్తానని చెప్పి, ఇప్పటికీ చేయలేదు ఈ ముఖ్యమంత్రి, అందుకే మీరు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఎండగట్టి, ప్రజల ముందు వారి నిజస్వరూపాన్ని బయట పెట్టాలె. కేసీఆర్ గారు చేసిన పనులన్నీ మీకు

## హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్

*డిసెంబర్ 23, ప్రభాతవార్త బాలసముద్రం*

:రాష్ట్రంలో పనిచేస్తున్న అన్ని రకాల హమాలీ కార్మికులందరికి వర్తిచేలా వెల్ఫేర్ బోర్డును రాష్ట ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం హనుమకొండ రామనగర్ లోని సుందరయ్య భవన్ లో హమాలి యూనియన్ అధ్యక్షులు సంఘాల మొగిలి అధ్యక్షతన మహాసభ జరిగింది. ఈ మహాసభలో పాల్గొన్న రాగుల రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను హామాలీ కార్మికులందరికి వర్తింప చేయాలనీ ప్రభుత్వ గోదాములలో పని చేస్తున్న హమాలీలకు కనీస వేతనం, గుర్తింపు కార్డులు, రెండు జతల యూనిఫాం ఇవ్వాలనీ హమాలీలకు పి, ఎఫ్, ఇ.ఎస్ఐ, గ్రాట్యుటీ. పెన్షన్ సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రమాద బీమా, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించానీ,ప్రభుత్వంతో సంబంధంవున్న



మార్కెట్ యార్డ్, సివిల్ సప్లైస్, బేవరేజస్, ఎఫ్సిఐ, స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ వారిని 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తిం చాలన్నారు. స్టేట్ వేర్ హౌసి ంగ్ కార్పొరేషన్ గోదాములలో కాం ట్రాక్ట్ పద్దతిని ఎత్తివేసి 50 కేజీలకు మించిన బరువులను నిషేదించాలి. హమాలీ కార్మికులందరికి ఇందిరమ్మ పథకం కింద డబుల్ బెడ్రూం ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. ప్రమాదంలో మృతి చెందిన వారికి రూ.10 లక్షల నష్టపరిహారం చెల్లించాలను పని ప్రదేశాల్లో హమాలీల కోసం టాయిలెట్స్, మంచినీటి సౌకర్యలు ఏర్పాటు చేయాలనీ వీటి సాధన కోసం కార్మికులంతా ఐక్యంగా పోరాటాలని రాగుల రమేష్ పిలుపునిచ్చారు. నూతన కమిటీ ఎన్నిహనుమకొండ జిల్లా ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు జిల్లా అధ్యక్షులు సంగాల మొగిలి జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల చక్రపాణి ఉపాధ్యక్షులు పుల్లా అశోక్ ఇనుగాల సుదర్శన్ జిల్లా సహాయ కార్యదర్షులుగా విజేందర్ లింగమూర్తి లను ఎన్నుకున్నారు..

## ఆల్ఇండియా ఇంటర్ యూనివర్సిటీ ఆర్చరీ జట్టుఎంపిక

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 23 ప్రభాతవార్త :*



ఈనెల24 నుంచి 27మధ్య భువనేశ్వర్‌లోని కాళింగ ఇన్స్టిట్యూట్ అఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో జరుగు టోర్నమెంట్ అర్చెరీ (పురుషుల/మహిళల) అల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ కొరకు టీంను ఎంపిక చేసినట్టు విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులకు వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డి అభినందనలు తెలిపారు.

## శాంతి మార్గం ఆదర్శనీయం...

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 23 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీలోని ఫార్మసి కళాశాలలో క్రిస్మస్ వేడుకలు బీ ఫార్మసీ, ఎం ఫార్మసీ విద్యార్థిని విద్యార్థులు ముఖ్యఅతిథిగా ఆచార్య గాదే సమ్మయ్య పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు అంటే శాంతికి మార్గమని, ఏసుక్రీస్తు యొక్కబోధనలు మానవజాతికి ఎంతో అవసరం అని, ఏసుక్రీస్తు వలే ప్రతివిద్యార్థిని విద్యార్థి శాంతియుతంగా ప్రేమగా జీవించాలని, నిన్ను వలె నీ పొరుగువారిని ప్రేమించాలని, క్షమాగుణం, ప్రేమ, సాత్వికము, దీర్ఘశాంతము, నీతి, సత్క్రియలను అలవర్చుకోవాలని క్రిస్మస్ అంటే మనిషిని సన్మార్గంలో నడిపించే దైవిక భావనఅని తెలిపారు. సునీత, డాక్టర్ సుజాత, డాక్టర్ సుకన్య, డాక్టర్ ప్రియాంక,డాక్టర్ సూర్యనారాయణ, డాక్టర్ శశిధర్ తో పాటు విద్యార్థులు పాటలు పాడి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు.

## ఆర్థిక సంస్కరణల పితామహుడు మాజీ ప్రధాని పీవీ

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 23 ప్రభాతవార్త :*



కాకతీయ విశ్వవిద్యాలయ పి.వి.నాలెడ్జ్ సెంటర్ సంచాలకులు డాక్టర్ జి.కృష్ణయ్య అధ్యక్షతన భారతమాజీ ప్రధా నమంత్రి పి.వి.నరసింహ రావు 20వ వర్ధంతి" సమావేశం విశ్వవిద్యాలయ పొలిటికల్ సైన్సు విభాగ సెమినార్‌హాల్‌లో నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేయూ ఉపకులపతి ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణల పితామహుడు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అనిఅన్నారు. క్లిష్ట సమయంలో దేశాన్ని గట్టేకించిన వ్యక్తీ మనవాడు కావటం గొప్పవిషయం అన్నారు. అయనను నేటి యువతరం స్ఫూర్తిగా తీసుకోవాన్నారు. అనంతరం పి.వి. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, పాలక మండలి సభ్యులు ఆచార్య బి.సురేష్ లాల్, డాక్టర్ చిర్ర రాజు, కే.అనితారెడ్డి, దూరవిద్య కేంద్రసంచాలకులు ఆచార్య వి.రామచంద్రం, పొలిటికల్ సైన్సు విభాగ అధిపతి డాక్టర్ సంకేనేని వెంకటయ్యతోపాటు విశ్రాంత ఉద్యోగ సంఘ బాధ్యులు ఆచార్య ఎ.సదానందం, ఆచార్య .వి.రవీందర్, ఆచార్య కే.సుధాకర్, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు గూడూరుకు ఎమ్మెల్యే రాక

*గూడూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త*

మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ ఈనెల 24న గూడూరు మండలంలో పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఆరోజు మధ్యాహ్నం గూడూరుకు చేరుకోనున్న ఎమ్మెల్యే స్థానిక తహసిల్ కార్యాలయంలో క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవ సోదరులకు నిర్వహించే ప్రేమ విందు కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

## ఏజెన్సీ ప్రాంత పాఠశాలల అభివృద్ధికై దృష్టి సాధించాలి



ఏజెన్సీ ప్రాంత కొత్తగూడ,గంగారం మండలా లో పాఠశాల అభివృద్ధికై సోమవారం టీఎస్ టీ డబ్ల్యూ టి యు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వాసం వీరస్వామి మరియు జిల్లా కమిటీ మెంబర్ తుర్స శ్రీలతలు మహబూబాబాద్ జిల్లా డీఈఓ రవీందర్ రెడ్డీ ని మర్యాదపూర్వకంగా కలిసి ఏజెన్సీ మండలాలైన కొత్తగూడ గంగారం పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఫలితంగా ఏజెన్సీ విద్యను మెరుగుపరచాలని విన్నవించుకున్నారు.

## దాతల స్టడీ మెటీరియల్ స్ఫూర్తితో చదవండి

*డీఈవో కొత్తగూడ డిసెంబర్ 23 ప్రభాతవార్త*



దాతల స్టడీ మెటీరియల్ స్ఫూర్తితో శ్రద్ధతో చదవాలని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. సోమవారం మండలంలోని పోలావరం కస్తూర్బా గాంధీ (కేజీబీవీ) పాఠశాలలో 31మంది పదవ తరగతి విద్యార్థినిలకు స్టడీ మెటీరియల్ ను కాళోజి గుడ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ బాధ్యులు మైస శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమనికి జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ.రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ కాళోజి గుడ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో వెనుకబడిన గిరిజన ఏజెన్సీ కొత్తగూడ మండలంలోని కేజీబీవీ విద్యాలయంలో చదువుతున్న విద్యార్థినిలకు పంపిణీ చేయడం అభినందనీయమని విద్యార్థులు ఇలాంటి అవకాశం సద్వినియోగం చేసుకొని ఉత్తీర్ణులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ, ఏసీజీఈ మందుల శ్రీరాములు, జి సి డి వో విజయకుమారి, గుడ్ ఫ్రెండ్స్ టీమ్ మెంబర్స్ తోడేటి వెంకన్న, మేడ వెంకటేశ్వర్లు, దేవేందర్ రెడ్డి, దేవ్ సింగ్, పూజారి తోలెం వెంకటేశ్వర్లు, రాంబాబు, ఎం ఐ ఎస్ సాగర్ తదితరు పాల్గొన్నారు

## సిఎం కప్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన ఆర్‌డిఎఫ్ విద్యార్థులు

*పర్వతగిరి, డిసెంబర్ 23, ప్రభాతవార్త*



కల్లెడ ఆర్‌డిఎఫ్ అర్చరి అకాడమీ ఆధ్వర్యంలో 41వ సబ్ జూనియర్ మరియు సిఎం కప్ జిల్లా స్థాయి పోటీలు సోమవారం జరిగాయి.ఇందులో వరంగల్ జిల్లా నుంచి 70 పోటీదారులు పాల్గొన్నారు.వీరిలో ఆర్‌డిఎఫ్ అకాడమి నుండి రికర్వ్ విభాగంలో 5గురు మరియు ఇండియన్ రౌండ్ కేటగిరిలో 8మంది రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు.సీఎం కప్ విభాగంలో రికర్వ్ విభాగంలో కోలా అచ్యుత్ మరియు విజయలక్ష్మి ఇండియన్ రౌండ్ విభాగంలో పి వినయ్ ఎంపికయ్యారు.వీరు ముగ్గురు ఖమ్మంలో జరగబోయే రాష్ట్రస్థాయిలో పాల్గొనబోతున్నారని ప్రిన్సిపాల్ అడెపు జనార్ధన్ తెలిపారు.ఈ సందర్భంగా కోచ్ రేణు మండల్, వైస్ ప్రిన్సిపాల్ ఎ.రాజు మరియు అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

## ఏనుగల్‌లో కార్డెన్ సెర్చ్ ప్రోగ్రాం

*పర్వతగిరి, డిసెంబర్ 23, ప్రభాతవార్త*

పర్వతగిరి మండలం ఏనుగల్ గ్రామంలో కార్డెన్ సెర్చ్ ప్రోగ్రాం సోమవారం నిర్వహించారు.ఇందులో భాగంగా కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్ ఆదేశానుసారం ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ పర్యవేక్షణలో మామూనూరు ఏసిపి తిరుపతి పాల్గొని మరియు మామునూరు సబ్ డివిజన్ పోలీసులు పాల్గొని ప్రజలందరికీ సైబర్ క్రైమ్ గంజాయి మరియు ఇతర నేరాల గురించి అవగాహన కల్పించారు.ఇందులో భాగంగా 20 వాహనాలను పేపర్లు లేని వాటిని సీజ్ చేయడం జరిగింది.అక్రమంగా మద్యం మరియు పొగాకు ఉత్పత్తులు అమ్ముతున్న వారిపై కేసులు నమోదు చేశారు.ఇందులో పార్వతగిరి సీఐ రాజగోపాల్, ఎస్సై ప్రవీణ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.